Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 14 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 10-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉంది



**న్యూఢిల్లీ:** మానవుడి భవిష్యత్తు యుద్ధంలో లేదని .. బుద్ధుడిలో ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా బౌద్ధం స్వీకరించారని గుర్తు చేశారు. గురువారం ఒడిశా లోని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18 వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో రష్యా, ఇజ్రాయెల్ పేర్లు ప్రస్తావించకుండా ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. " భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం..విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను. భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ 20 సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మనవారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది.

భారత్ స్వాతంత్య్రం సాధించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసులుకూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి.

భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్‌కు విశ్వబంధువుగా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి. " అని మోడీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లోహిర్, మాగ్ బిహు వంటి పండగల సీజన్‌లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు.

ఈ సందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు.

**ప్రవాసి భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం**

ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రవాసి భారతీయ ఎక్స్‌ప్రెస్‌రైలును భువనేశ్వర్‌లో గురువారం ఉదయం 10.45 గంటలకు జెండా ఊపి మోడీ రిమోట్‌గా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మోడీ ఇలా అన్నారు. " మిత్రులారా.. మేం మీ సౌలభ్యం , సౌకర్యానికి చాలా ప్రాముఖ్యత ఇస్తాం. మీ భద్రత,శ్రేయస్సు, మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా , సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు. రాబోయే అనేక దశాబ్దాల వరకు భారత దేశం ప్రపంచం లోనే అత్యంత యువ, అత్యంత నైపుణ్యం కలిగిన జనాభా కలిగిన దేశంగా ఉంటుంది.

నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చగల సామర్థ్యం భారత దేశానికి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దు

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దయ్యింది. ఈనెల 14వ తేదీన సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. 15,16వ తేదీల్లో సిఎం ఢిల్లీ పర్యటన కొనసాగనుంది. 15న ఢిల్లీలో జరిగే ఏఐసిసి కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారు. 16వ తేదీన పలువురు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి అభ్యర్థించనున్నారు. అనంతరం ఈనెల 17వ తేదీన ఢిల్లీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి సింగపూర్‌కు వెళ్లనున్నారు. 17, 18వ తేదీల్లో సింగపూర్‌లో సిఎం రేవంత్ పర్యటిస్తారు. 19వ తేదీన సింగపూర్ నుంచి దావోస్‌కు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. 23వ తేదీ వరకు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు

మిగతా 2లో



# ఆధ్యాత్మిక నగరంలో మృత్యు ఘోష

**అధికారులపై చంద్రబాబు ఆగ్రహం**

- బాధ్యతలు సరిగా నిర్వహించలేదని ఫైర్
- ఈవో శ్యామలరావుపై అసహనం
- తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన సిఎం
- హాస్పిటల్ లో క్షతగాత్రులకు పరామర్శ
- మృతుల కుటుంబాలను ఓదార్చిన చంద్రబాబు
- ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలుంటాయని వార్నింగ్


**తిరుపతి :** తిరుపతి గోవింద నామస్మరణతో మార్మోగాల్సిన ప్రాంతం భక్తుల ఆర్తనాదాలతో దద్దరిల్లింది. ఆ ఏడుకొండల వాడి సన్నిధిలో పెనువిషాదం చోటు చేసుకుంది. బైరాగిపట్టెడలో టీటీడీ ఎంజీఎం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం ఆరుగురి పాలిట మృత్యు ప్రాంగణమైంది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. 48మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో నేడు పర్యటించారు..ముందుగా తొక్కిసలాట జరిగిన బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరపున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. "భక్తుల రద్దీ పెరుగుతుంటే తితిదే అధికారులు ఏం చేస్తున్నారు ? ప్రతి ఒక్కరికీ చెబుతున్నా.. బాధ్యత తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలి. తమాషా అనుకోవద్దు" అని వ్యాఖ్యానించారు. బాధ్యత తీసుకున్నవారు వాటిని సక్రమంగా నెరవేర్చాలన్నారు చంద్రబాబు. ఎవరికీ నష్టం కలుగకుండా పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోండంటూ అధికారులకు క్లాస్ పీకారు. టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పీ, అధికారులపై

మిగతా 2లో

# లాస్ ఏంజెల్స్‌లో అగ్ని సునామీ

- రోజు రోజుకి విస్తరిస్తున్న కార్చిచ్చు - అయిదుగురు వ్యక్తులు మృతి
- అగ్నకీలల్లో సెలబ్రిటీల ఇళ్లు - అత్యవసర పరిస్థితి విధించిన ప్రభుత్వం



లాస్ ఏంజిల్స్: సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్‌ను కార్చిచ్చు వణికించింది. వరుసగా రెండో రాత్రి కూడా అక్కడి అడవులు అంటుకున్నాయి. బిలియనీర్లు నివసించే పసిఫిక్ పాలిసేడ్స్‌తో పాటు పలు చోట్ల కార్చిచ్చు బీభత్సం సృష్టించింది. దీంతో తీవ్ర నష్టం జరిగింది. ఈ కార్చిచ్చు వల్ల అయిదుగురు మృతిచెందారు. అయిదు చోట్ల మంటల వల్ల సుమారు 27 వేల ఎకరాల అడవి దగ్ధం అయింది. ఈ కార్చిచ్చుకు ప్రభావితమైన పదివేల మందిలో నటులు, సంగీతకారులు, ఇతర ప్రముఖులు ఉన్నారు. పాలిసాడ్స్, ఈటన్ తదితర ప్రాంతాల్లో గాలి వేగం చాలా ఎక్కువగా ఉండటంతో అటవీ మంటలు అదుపులోనికి రావడంలేదు. గడచిన 24 గంటల్లో లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాలోని గ్రేటర్ లాస్ ఏంజిల్స్ ప్రాంతాల నుండి 70 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**ఇళ్లను విడిచిపెట్టిన పదివేల మంది**

పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు కాలిఫోర్నియా ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. చాలా మంది తమ సామగ్రి, వాహనాలను అక్కడే వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. పలు ప్రాంతాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అటవీ మంటల నుంచి వెలువడుతున్న పొగ ఆకాశాన్నంతా కమ్మేసింది. పరిస్థితిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు .

**వందల మీటర్ల మేర ఎగిరిపడుతున్న నిప్పురవ్వలు**

హాలీవుడ్ ప్రముఖులు అమితంగా ఇష్టపడే కాలిఫోర్నియాలోని రియల్ ఎస్టేట్ నేలమట్టమయ్యింది. బలమైన గాలులు మంటలను మరింతగా వ్యాపింపజేశాయి. వందల మీటర్ల మేరకు నిప్పురవ్వలు ఎగిరి పడుతున్నాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ ఫైర్ చీఫ్ ఆంథోనీ మర్రోన్ తెలిపిన వివరాల ప్రకారం మంటలు విస్తరిస్తున్న తీరు అగ్నిమాపక సిబ్బంది కే ఆశ్చర్యం కలిగిస్తోంది. అయినప్పటికీ

మిగతా 2లో

# మరో వివాదంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు




# ముగిసిన కెటిఆర్ ఎసిబి విచారణ

- ఏడు గంటల పాటు ప్రశ్నల వర్షం..



**హైదరాబాద్ :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో కెటిఆర్ తో ఎసిబి విచారణ ముగిసింది ఇప్పటివరకు అధికారులను విచారించింది ఏసీబీ.. గురువారం ఏ-1నిందితుడిగా ఉన్న కేటీఆర్ తో నేటి ఉదయం విచారణ చేపట్టింది. మొత్తం ఏడు గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించి కెటిఆర్ నుంచి సమాధానాలు రాబట్టారు..తొలుత హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపై ప్రశ్నలు సంధించారు. ఐఏఎస్ అధికారులు అరవింద్ కుమార్, దాన కిషోర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా ప్రశ్నలు సంధించారు. రూల్స్ ఎందుకు బ్రేక్ చేశారు? బిజినెస్ రూల్స్ ఎందుకు పాటించలేదు? నిధుల బదిలీపై ఆర్థికశాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? నిధులు బదిలీ చేయాలనీ ఎవర్ని ఆదేశించారు? బలవంతం చేశారా? ఎన్నికల కోడ్ ఎందుకు ఉల్లంఘించారు? అప్పటి సీఎం పర్మిషన్ తీసుకున్నారా? ఏకపక్ష నిర్ణయం ఏ లెక్కన తీసుకున్నారు? అనే ప్రశ్నలు సంధించినట్టు తెలుస్తోంది. ఇక.. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థకు అగ్రిమెంట్లు వ్యవహారాన్ని ఏసీబీ ప్రశ్నించనున్నట్టు తెలుస్తోంది. తొలుత రేసింగ్ నిర్వహించినప్పుడు నిధులు ఏ విధంగా చెల్లించారు? స్పాన్సర్‌గా

మిగతా 2లో

# తప్పు జరిగింది.. క్షమించండి : డిప్యూటీ సీఎం పవన్



- టీటీడీ పాలక మండలి బాధ్యత వహించాలి
- మృతుల కుటుంబాలకు క్షమాపణలు చెప్పాలి
- పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది

**తిరుపతి :** తిరుపతి తొక్కిసలాట ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. తిరుపతి స్విమ్స్, రుయా ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుపతి తొక్కిసలాట ఘటనపై

మిగతా 2లో

# ప్రభుత్వ తప్పిదంతోనే తొక్కిసలాట: వై.ఎస్ జగన్


2లో

# ఇవి ప్రభుత్వ హత్యలే.. తొక్కిసలాట మరణాలపై రోజా విచారం..


2లో

# ఆధ్యాత్మిక నగరంలో మృత్యు ఘోష

సీఎం అసహనం వ్యక్తం చేశారు. 2వేల మందే పడతారు అనుకున్నప్పుడు.. 2500 మందిని లోపలికి ఎందుకు పంపించారని టిటిడి అధికారులను, పోలీసులను నిలదీశారు. భక్తులు కూర్చున్నప్పుడు పరిస్థితి బాగానే ఉందన్న అధికారులు.. బయటకు వదిలేటప్పుడు ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పిందని వివరణ ఇచ్చారు అధికారులు. ఇక బైరాగిపట్టెడ దగ్గర బాధ్యతలు తీసుకున్న ఆఫీసర్ ఎవరు..? ఏర్పాట్ల విషయంలో ఎందుకింత వైఫల్యం జరిగింది..? ఎక్కువ మంది ఉన్నప్పుడు గేట్ తీసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా..? అంటూ చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.. నిర్వహణ వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబులెన్స్ ల లభ్యత గురించి సీఎం ఆరా తీశారు.

**బాధితులకు పరామర్శ..**

గాయపడి రుయా, స్విమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని చంద్రబాబు పరామర్శించారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.. అనంతరం మార్చురీ వద్ద మరణించిన బాధిత కుటుంబాలను ఓదార్చారు.. ఇది దురదృష్టకరమైన ఘటన అంటూ పేర్కొన్నారు.. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం అంతా తోడుగా ఉంటుందని వారికి చెప్పారు.

అనంతరం చంద్రబాబు ఈ ఘటనపై టిటిడి, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. వైకుంఠ ఏకాదశి పది రోజులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.. ఏ చిన్న పొరపాటుకు తావివ్వవద్దని కోరారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.. సాధ్యమైనంత త్వరగా ఈ ఘటనపై తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.

ఈ పర్యటనలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, డీఐజీ షిమోషి బాజ్పాయ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ గౌతమి, పలువురు ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన కెటిఆర్ ఎసిబి విచారణ

గ్రీన్ కో కంపెనీని ఎవరు ప్రతిపాదించారు? ఎఫ్ఈవో కంపెనీ పెట్టుకుందా? స్పాన్సర్‌గా ఉండాలని మీరు కోరారా? అని ప్రశ్నించినట్టు సమాచారం.అంతకు ముందు ఉదయం ఇంటి నుంచి నేరుగా ఏసీబీ ఆఫీసుకు కేటీఆర్ తన న్యాయవాది రామచంద్రరావుతో చేరుకున్నారు. . ఆ వాహనాన్ని గురించిన పోలీసులు, గేటు తీసి లోపలికి పంపారు. కేటీఆర్ తన కారు పార్కింగ్ చేసి ఆఫీసులోకి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలోకి కేటీఆర్‌ను అధికారులు తీసుకెళ్లారు. లాయర్‌ను పక్క రూమ్‌లో కూర్చోబెట్టారు. 10 నిమిషాల తర్వాత విచారణ అధికారులు కేటీఆర్ రూమ్‌లోకి ఫైల్స్ పట్టుకుని వచ్చారు. కేటీఆర్‌ను ముగ్గురు అధికారులు విచారించారు.. మధ్యలో అరగంట పాటు లంచ్ బ్రేక్ ఇచ్చారు..

ఫార్ములా ఈ కారు రేసు కేసులో కెటిఆర్ తో ఎసిబి విచారణ ముగిసింది ఇప్పటివరకు అధికారులను విచారించింది ఏసీబీ.. గురువారం ఏ-1నిందితుడిగా ఉన్న కేటీఆర్ తో నేటి ఉదయం విచారణ చేపట్టింది. మొత్తం ఏడు గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించి కెటిఆర్ నుంచి సమాధానాలు రాబట్టారు..

**రూల్స్ ఎందుకు బ్రేక్ చేశారు..**

తొలుత హెచ్ఎండీఏ నిధుల దుర్వినియోగంపై ప్రశ్నలు సంధించారు. ఐఏఎస్ అధికారులు అరవింద్ కుమార్, దాన కిషోర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా ప్రశ్నలు సంధించారు. రూల్స్ ఎందుకు బ్రేక్ చేశారు? బిజినెస్ రూల్స్ ఎందుకు పాటించలేదు? నిధుల బదిలీపై ఆర్థికశాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? ఎన్నికల కోడ్ ఎందుకు ఉల్లంఘించారు.. నిధులు బదిలీ చేయాలనీ ఎవర్ని ఆదేశించారు? బలవంతం చేశారా? ఎన్నికల కోడ్ ఎందుకు ఉల్లంఘించారు? అప్పటి సీఎం పర్మిషన్ తీసుకున్నారా? ఏకపక్ష నిర్ణయం ఏ లెక్కన తీసుకున్నారు? అనే ప్రశ్నలు సంధించినట్టు తెలుస్తోంది.

ఇక.. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థకు అగ్రిమెంట్లు వ్యవహారాన్ని ఏసీబీ ప్రశ్నించనున్నట్టు తెలుస్తోంది. తొలుత రేసింగ్ నిర్వహించినప్పుడు నిధులు ఏ విధంగా చెల్లించారు? స్పాన్సర్‌గా గ్రీన్ కో కంపెనీని ఎవరు ప్రతిపాదించారు? ఎఫ్ఈవో కంపెనీ పెట్టుకుందా? స్పాన్సర్‌గా ఉండాలని మీరు కోరారా? అని ప్రశ్నించినట్టు సమాచారం.

అంతకు ముందు ఉదయం ఇంటి నుంచి నేరుగా ఏసీబీ ఆఫీసుకు కేటీఆర్ తన న్యాయవాది రామచంద్రరావుతో చేరుకున్నారు. . ఆ వాహనాన్ని గురించిన పోలీసులు, గేటు తీసి లోపలికి పంపారు. కేటీఆర్ తన కారు పార్కింగ్ చేసి ఆఫీసులోకి వెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలోకి కేటీఆర్‌ను అధికారులు తీసుకెళ్లారు. లాయర్‌ను పక్క రూమ్‌లో కూర్చోబెట్టారు. 10 నిమిషాల తర్వాత విచారణ అధికారులు కేటీఆర్ రూమ్‌లోకి ఫైల్స్ పట్టుకుని వచ్చారు. కేటీఆర్‌ను ముగ్గురు అధికారులు విచారించా

# ప్రభుత్వ తప్పిదంతోనే తొక్కిసలాట: వై.ఎస్ జగన్

**తిరుపతి :** తిరుపతిలో ఎప్పుడూ తొక్కిసలాట ఘటన జరగలేదని, లక్షల మంది భక్తులు వస్తారని ముందే తెలిసినా భద్రతా ప్రొటోకాల్స్ ఎందుకు పాటించలేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. అందరూ చంద్రబాబు పర్యటనలో నిమగ్నమయ్యారని, ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. ఒక్కసారిగా గేట్లుతెరవడంతో తొక్కిసలాట జరిగిందని, ఘటనకు అధికారులతో పాటు చంద్రబాబు కూడా బాధ్యులే-నని అన్నారు. ప్రభుత్వ తప్పిదంతోనే తొక్కిసలాట జరిగిందని, ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని, బాధ్యులందరిపైనా చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం తిరుపతిలో తొక్కిసలాట ఘటనా స్థలాన్ని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి ఎదుట మీడియాతో మాట్లాడుతూ ఇది ప్రభుత్వం చేసిన తప్పు అని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్న గత ఐదేళ్ల గొప్పగా నిర్వహించామని తెలిపారు. ఒకచోటే తొక్కిసలాట జరిగిందని చంద్రబాబు అబద్ధాలు ఆడుతున్నారన్నారు. విష్ణునివాసంలో ఒకరు చనిపోయారని ఎఫ్ఐఆర్ కాపీలో ఉందని, బైరాగిపట్టెడలో ఐదుగురు చనిపోయారని ఎఫ్ఐఆర్‌లో ఉందన్నారు. తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోయారని, స్విమ్స్ ఆసుపత్రిలో మొత్తం 35 మంది చికిత్స పొందుతున్నారని స్పష్టం చేశారు. మొత్తం 50 నుంచి 60 మందికి గాయాలైనట్టు తెలుస్తోందని, ఇంత దారుణంగా వ్యవస్థను నడుపుతున్నారని మండిపడ్డారు. టీటీడీ అధికారులు గానీ, పోలీసులు గానీ ఎవరూ పట్టించుకోలేదని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఘటన రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ జరగలేదని అన్నారు.

ఈ ఘటన వెనుక ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తున్నాయని తెలిపారు. లక్షలాది మంది వస్తారని తెలిసినా భద్రత కల్పించలేదని, టీటీడీ అధికారుల నుంచి ఎస్పీ, కలెక్టర్ అందరూ ఇందులో భాగస్వాములేనని జగన్ అన్నారు.

# ఇవి ప్రభుత్వ హత్యలే..
# తొక్కిసలాట మరణాలపై రోజా విచారం..

- నిర్లక్ష్యంతోనే ఘటన
- దైవ సేవ కంటే నేతల సేవలతోనే ఈ దుస్థితి
- పాలక మండలి వైఫల్యంతోనే భక్తుల మరణం
- సనాతన యోధుడు ప్రాయశ్చితం చేసుకోవాలి
- చంద్రబాబును రాజీనామా చేయాలని పవన్ కోరాలి
- ఘటన భాద్యులైన వారందర్నీ లోపలేయాల్సిందే

**తిరుపతి :** తిరుమల చరిత్రలో ఎప్పుడూ జరగని ఘోరం జరిగిందని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఈ ఘటన కు కారణమెవరో కనుక్కోకుండా నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. అధికారులను, టీటీడీ బోర్డును ఎవరు పెట్టారని ప్రశ్నించారు.. భక్తులకు సర్వీస్ చేయాలన్న ఉద్దేశ్యం ఎవరికి లేదన్నారు.. అధికారులు చంద్రబాబు దగ్గర భజన చేస్తూ తిరుగుతూ భక్తులను గాలికి వదిలేశారని విమర్శించారు.. గత ఏడాది వైసీపీ హయాంలో ఎలా చేశామో అందరూ చూశారన్నారు.

**నిర్లక్ష్యమే.. అందర్నీ లోపలేయాల్సిందే...**

తిరుపతిలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, "భక్తులకు కనీస సదుపాయాలు లేవు.. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదు.. ప్రభుత్వం చేసిన హత్యలు.. తెలంగాణలో చూసాం.. ఓ ఘటనలో మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై కేసు పెట్టారు.. ఈ ఘటనలో చంద్రబాబు నుంచి క్రింది స్థాయి అధికారులు బాధ్యత వహించాలి.. ఘటనను ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనలా కేసులు నమోదు చేశారు.. విజయవాడ హైందవ శంఖారావంలో చెప్పారు.. హిందువులను కాపాడాలని చెప్పారు..

ఇప్పుడు ఆ పీఠాధిపతులు ఏమయ్యారు.. తిరుమల లడ్డుపై బీజేపీ, టీడీపీ నేతలు ఎన్ని మాట్లాడారో అందరూ చూశారు.. మీరు చేస్తే కరెక్టు.. మరొకరు చేస్తే తప్పు అన్నట్లు చేస్తున్నారు.. ప్రధాని మోడీకి ఒకటే విజ్ఞాపన చేస్తున్నా.. బాధ్యులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు..

**పవన్ కళ్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు...**

"సనాతన యోధుడు ఈ ఘటనకు ఏ ప్రాయశ్చిత్తం చేస్తారు.. చంద్రబాబుతో రాజీనామా చేయిస్తారా.. మీరు చేస్తారా..? అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించారు రోజా.. హోం మంత్రి కేవలం ఇతరులను తిట్టడానికి తప్ప లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయటానికి పనికి రావటం లేదన్నారు .. తొక్కిసలాటకు కారణమైన బాధ్యుతలపై క్రిమినల్ కేసులుపెట్టి లోపలేయాలని కోరారు. చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి వల్ల గోదావరి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఘటనకు నిర్లక్ష్యం కారణం కాదని, ప్రభుత్వం చేసిన హత్యలంటూ ఫైర్ అయ్యారు. చంద్రబాబు వైఫల్యం, అసమర్థత వల్లే ఇంతమంది చనిపోయారు. అని మాజీ మంత్రి రోజా వ్యాఖ్యానించారు.

# అంగన్‌వాడీల్లో కొలువుల భర్తీ!

- టీచర్లు, హెల్పర్ల ఖాళీలపై అధికారుల కసరత్తు
- క్షేత్రస్థాయి నుంచి వివరాలు సేకరిస్తున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ
- ప్రాజెక్టుల వారీగా సమాచారాన్ని సమర్పించాలని సీడీపీఓలకు ఆదేశం
- ఈ ఏడాది పదవీ విరమణ పొందేవారి లెక్కలపైనా ఆరా
- పూర్తి స్పష్టత వచ్చాక భర్తీ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయం

రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టం చేసే దిశగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ చర్యలకు ఉపక్రమించింది. పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ) విద్యను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకంపై దృష్టిపెట్టింది. ఈ మేరకు అంగన్‌వాడీల్లో పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీలు, రిటైర్మెంట్ల వివరాల సేకరణ చేపట్టింది. లెక్కలపై స్పష్టత వచ్చాక భర్తీకి చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.

**పనిచేస్తున్నది ఎందరు.. ఖాళీలెన్ని?**

రాష్ట్రంలో 149 సమీకృత శిశు అభివృద్ధి ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వీటి పరిధిలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. ఇందులో 31,711 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు. వీటన్నింటిలో పనిచేస్తున్న సిబ్బందికి సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్ తాజాగా క్షేత్రస్థాయిలో శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారు(సీడీపీఓ)లను ఆదేశించింది.ఆయా ప్రాజెక్టుల వారీగా వివరాలను సమర్పించాలని సూచించింది. ప్రస్తుతం పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ల వివరాలు, ఖాళీలు, సెంటర్‌లోని రిజర్వేషన్లు, ఈ ఏడాదిలో పదవీ విరమణ పొందుతున్న వారు, ఇప్పటికే పదవీ విరమణకు అర్హత సాధించి విధుల్లో కొనసాగుతున్న వారి వివరాలన్నీ సమర్పించాలని ఆదేశించింది. ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం జిల్లా సంక్షేమాధికారులకు చేరగా.. త్వరలో కమిషనరేట్‌కు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఖాళీల లెక్కలు తేలితే.. అక్కడున్న రిజర్వేషన్లకు అనుగుణంగా టీచర్, హెల్పర్ ఖాళీల భర్తీకి చర్యలు వేగవంతం చేయవచ్చని ఉన్నతాధికారులు



భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,800 అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ ఖాళీలు ఉన్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

**మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్‌తో..**

రాష్ట్రంలో 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిని ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి సమాచారం అందలేదు. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రంలో ఒక టీచర్, ఒక హెల్పర్ పనిచేస్తుంటే... మినీ అంగన్‌వాడీ కేంద్రంలో ఒక టీచర్ మాత్రమే ఉంటారు.ఈ మినీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశాక హెల్పర్ పోస్టు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో ఈ పోస్టుల లెక్కలు తేలలేదు. అప్‌గ్రెడేషన్ ప్రక్రియ పూర్తయితే మొత్తంగా హెల్పర్ పోస్టుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

**రిటైర్మెంట్ల వివరాలపైనా..**

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణకు సంబంధించిన ప్యాకేజీ పెంచనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పలు సందర్భాల్లో వెల్లడించారు. ఆ ఫైలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. దీనితో గడువు తీరినా చాలా మంది పదవీ విరమణ తీసుకోలేదు.ఈ క్రమంలో పదవీ విరమణ పొందాల్సినవారి వివరాలను కూడా సమర్పించాలని, ఇప్పటికే రిటైర్ అయినవారి వివరాలను అందించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# సిఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దు

విదేశీ పర్యటనకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏసిబి కోర్టు అనుమతి ఇచ్చింది. జూలై 6వ తేదీ లోపు తిరిగి పాస్ పోర్టును అప్పగించాలని ఆదేశించింది. ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సిఎం రేవంత్‌రెడ్డి విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు ఏసిబి కోర్టు ప్రత్యేక అనుమతి ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో బెయిల్ కోసం రేవంత్‌రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లే ప్రతిసారి కోర్టు నుంచి తన పాస్‌పోర్టును తీసుకుంటున్నారు. ఈ క్రమంలో రాబోయే విదేశీ పర్యటనల నేపథ్యంలో పాస్‌పోర్టును కోసం కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉందని, ఆరు నెలల పాటు పాస్‌పోర్టును ఇవ్వాలని సిఎం అభ్యర్థించారు. ముఖ్యమంత్రి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఏసిబి కోర్టు గురువారం పాస్‌పోర్టు ఇచ్చేందుకు అంగీకరించింది. గతంలోనే ఏసిబి ఇలాగే విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

# లాస్ ఏంజెల్స్‌లో అగ్ని సునామీ



సిబ్బంది ఏమాత్రం వెనక్కి తగ్గక అగ్నికీలలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు.

**చుట్టుపక్కల ప్రాంతాలకు అగ్నికీలలు...** పసిఫిక్ పాలిసాడ్స్‌లో చెలరేగిన మంటలు దాదాపు 27 వేల ఎకరాలను దగ్ధం చేశాయి. వెయ్యి ఇళ్లు , వ్యాపార స్థలాలు నాశనమయ్యాయి. నగరానికి ఉత్తరాన ఉన్న అల్టాడెనా సమీపంలోని 10,600 ఎకరాల అడవులు తగలబడిపోతున్నాయి. ఈ మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. లాస్ ఏంజిల్స్ కౌంటీ షెరీఫ్ రాబర్ట్ లూనా మీడియాతో మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదాల్లో తొలుత ఇద్దరు మరణించారని, మరిన్ని మరణాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శాన్ ఫెర్నాండో వ్యాలీలో మాత్రం కార్చిచ్చును అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బంది సక్సెస్ అయ్యింది. ఈటాన్ సిటీలో అయిదుగురు మృతిచెందారు. నగరం నుంచి సుమారు 1.37 వేల మంది ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనేక మంది హాలీవుడ్ సెలబ్రిటీల ఇండ్లు కూడా దగ్ధం అయ్యాయి.

# మరో వివాదంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు

ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో అభిశంసనకు గురై, అరెస్టు ముప్పు ఎదుర్కొంటున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కు సతీమణి రూపంలో మరో వివాదం వచ్చి పడింది. మాస్టర్ థీసిస్‌ను దొంగిలించి యూనివర్శిటీకి సమర్పించారంటూ ఆయన సతీమణి కిమ్ కియోన్ హీపై అభియోగాలు నమోదయ్యాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2022 నుంచి సూక్మ్యూంగ్ మహిళా యూనివర్శిటీ దీనిపై విచారణ చేస్తోంది. కిమ్ తప్పుడు నివేదిక సమర్పించిన విషయం వాస్తవమేనని తాజాగా గుర్తించింది. ఈ ఆరోపణలపై స్పందించడానికి ఆమెకు ఈ నెలాఖరువరకు సమయం ఉంది. ఈలోపు ఆమె స్పందిస్తే , ఆమె అభ్యర్థనను పరిశీలిస్తామని యూనివర్శిటీ వెల్లడించింది. లేకపోతే తాము కనుగొన్న తుది ఫలితాలను ప్రకటిస్తామని తెలియజేసింది. గతం లోనూ ఆమె అందుకున్న ఓ కానుక అధ్యక్షుడిని చిక్కుల్లో పడేసింది. దేశ రాజకీయాలను కుదిపేసిన ఆ కుంభకోణం ఆయన ప్రతిష్ఠను మసకబార్చింది. కిమ్ కియోన్ హీ రెండేళ్ల క్రితం ఓ ఫాస్టర్ నుంచి ఖరీదైన డియోర్ బ్యాగ్‌ను గిఫ్ట్‌గా అందుకున్నారు. దాని విలువ 2250 డాలర్లు ఉంటుందని (భారత కరెన్సీలో దాదాపు రూ. 1.9 లక్షలు ) అంచనా. ఉత్తర కొరియాపై అధ్యక్షుడి కఠిన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించే ఫాస్టర్ చాయ్ జే యంగ్ దీన్ని ప్రథమ మహిళలకు కానుకగా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు 2023 నవంబరు లోనే వెలుగు లోకి వచ్చాయి. దక్షిణ కొరియా చట్టాల ప్రకారం .. ఒకేసారి 750 యూఎస్ డాలర్లు లేక ఒక ఏడాదిలో 2200 డాలర్ల విలువైన బహుమతులు స్వీకరించడం చట్టవిరుద్ధం. దాంతో ఈ అంశం అక్కడి రాజకీయాలను కుదిపేసింది.

## తప్పు జరిగింది.. క్షమించండి : డిప్యూటీ సీఎం పవన్

కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో పొరపాటు జరిగిందని.. బాధ్యత తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. దీనికి చేతులు జోడించి క్షమాపణలు కోరుతున్నా అని పవన్ అన్నారు.ఈ ఘటనకు టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి బాధ్యత వహించాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ఈఓ, అడిషనల్ ఈఓ, చైర్మన్‌లపై ఉంది. మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి వారిన పరామర్శించి, ధైర్యం చెప్పే బాధ్యత టీటీడీ పాలక మండలి తీసుకోవాలి అని అన్నారు. టికెట్ కౌంటర్ల వద్ద క్యూ లైన్లో ఉన్న భక్తులను, రద్దీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారని పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలి అని పేర్కొన్నారు.

# గురుకులాలు పిలుస్తున్నాయి..

- ఉమ్మడి జిల్లాలో 48 గురుకుల విద్యాలయాలు
- 3,840 మంది విద్యార్థులకు ప్రవేశం
- 5 తరగతితో పాటు 6 నుంచి 9 వరకు ఖాళీలకు పరీక్ష

**నేలకొండపల్లి:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయిలో విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను నెలకొల్పింది. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన అందించడం, ఇక్కడ చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతుండటంతో ఏటా వీటిలో ప్రవేశాలకు పోటీ అధికంగా ఉంటోంది. 2025%-%26 విద్యా సంవత్సరానికి 5 నుంచి 9 తరగతిలో ప్రవేశాలకు గురుకులాల సంస్థ ప్రకటన విడుదల చేసింది. దీంతో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేయాల్సి ఉంటుంది. గతంలో విద్యార్థి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, ఫొటో సంతకం ఉంటే సరిపోయేది. ఈసారి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు బోనఫైడ్ సర్టిఫికెట్లను కూడా జత చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 5వ తరగతి ప్రవేశాలకు ఒకసారి, ఆరు నుంచి 9 తరగతులకు మరోసారి దరఖాస్తులు స్వీకరించే వారు. అర్హత పరీక్ష వేర్వేరు తేదీల్లో నిర్వహించే వారు. ప్రస్తుతం అన్ని తరగతులకు ఒకేసారి ప్రవేశ ప్రక్రియ చేపట్టారు. అర్హత పరీక్ష అన్నీ కూడా ఒకే రోజు నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు.

**ప్రతీ గురుకులంలో 80 సీట్లు...** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలు మొత్తం 22 ఉండగా, బీసీ గురుకులాలు మొత్తం 26 ఉన్నాయి. వీటిలో ప్రతీ గురుకులానికి 80 సీట్లు చొప్పున జిల్లావ్యాప్తంగా 5వ తరగతిలో 3,840 సీట్లు ఖాళీలున్నాయి. వీటిని భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. వీటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1 వరకు గడువు ఉంది. ఇక మిగిలిన 6, 7, 8, 9 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు కూడా అదే రోజు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

**కలెక్టర్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్..** గురుకులాల్లో ప్రవేశాల కోసం సమాచారం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేసేందుకు అందుబాటులో ఉంచారు. ప్రవేశాలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు ఎంపీడీఓ, ఎంపీఓలకు బాధ్యతలు అప్పగించారు. ప్రతీ గ్రామ పంచాయతీలో విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు.

## న్యాల్ కల్ లో.."రంగవల్లి విజేతలకు బహుమతులు అందజేత"..!



**సత్యమేవ జయతే-న్యాల్ కల్** న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రంగవల్లి (ముగ్గుల) పోటీలో విజేతలుగా ఎంపికైన బాలికలకు బహుమతులను అందజేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో "నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్" వారి ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన బాలికలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో బహుమతుల అందజేత కార్యక్రమంలో విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం, మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్,జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు నర్సింలు, న్యాల్ కల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాపు మలిశెట్టి యాదవ్



**సత్యమేవ జయతే-నారాయణఖేడ్**మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ 60వ జన్మదిన సందర్భంగా గురువారం హైదరాబాదులో శాసనసభ్యుల అతిథి గృహంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి పాల్గొని గొంగడితో బోకెతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో పాటు నిత్యం ప్రజా సేవలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. వారితోపాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమయ్య యాదవ్. అమర్ సింగ్. జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్ .ముదిరాజ్ సంఘం నాయకులు నర్వ మాణిక్యం ముదిరాజ్ ,.తదితరులు పాల్గొన్నారు.

### మెగా యువజన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం.

### రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్



**సత్యమేవ జయతే-నారాయణఖేడ్** స్వామి వివేకానంద ఒక్క 163వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 12వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ కోరారు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇనుప కండరాలు, ఉక్కు నరాలు గల వివేకానందుని భావజాలాన్ని సంకల్పంగా గల యువకులంతా జనవరి 12 న స్వామి వివేకానందుని స్మరించుకుంటూ ఆ రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించుకొని విజయవంతం చేద్దామని కోరారు. రక్తదానాన్ని చేద్దాం ప్రాణాలని కాపాడుదామని తెలిపారు.

## స్విమ్మింగ్ పూల్ లో పడి విద్యార్థి మృతి



**సత్యమేవ జయతే -శంకరపల్లి** గురువారం మద్యానం అందాజ 2 గంటల ప్రాంతంలో వైల్డ్ వాటర్స్ రిసార్ట్ లో జరిగిన ఘటనలో సదరు స్కూలు యాజమాన్యం పైన మరియు వైల్డ్ వాటర్స్ యాజమానయం పైన కేసు నమోదు.. హైదరాబాద్ పాత బస్తీలోని శాలిబండ ఏరియా లోని "మదీనా మిషన్ హై స్కూల్" కి సంబందించిన 60 మంది విద్యార్థులు మరియు టీచర్లు కలిసి వైల్డ్ వాటర్స్ రిసార్ట్స్ కి ఏక్షకర్షన్ కొరకై వచ్చారు. పిల్లలు ఆడుకుంటున్న సమయంలో స్కూలుకి సంబందించిన ఎవరు కూడా వాళ్ళతో పాటు ఉండకపోవటం మరియు రెసార్ట్ యాజమాన్యం కనీస భద్రత చర్యలు తీసకోకపోవటం వల్ల ప్రమాద వశాత్తూ ఫైజన్ అన్సారీ అనే 6 వ తరగతి విద్యార్థి స్విమ్మింగ్ పూల్ లో పడి ప్రమాద వశాత్తూ స్పృహ తప్పి పడిపోయాడు. చికిత్స నిమిత్తమై ఆసుపత్రి కి తరలిస్తున్న మార్గ మద్యంలోనే ఆ విద్యార్థి చనిపోయినాడు. అయితే మృతుని తండ్రి గులాం రసూల్ అన్సారీ యొక్క ఫిర్యాదు మేరకు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకొని సదరు స్కూలు యాజమాన్యం పైన మరియు వైల్డ్ వాటర్స్ యాజమాన్యం పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి ఇన్స్పెక్టర్ తెలిపారు.

# అంతర్ రాష్ట్ర క్రిమినల్ అరెస్ట్..

### గోవాకు ప్రత్యేక టీం తో వెళ్లి ఆఫీస్ ఖాన్ అరెస్ట్ .

### ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు.

**సత్యమేవ జయతే- జహీరాబాద్** గోవా నుంచి హైదరాబాద్ తో పాటు మెదక్ సంగారెడ్డి ఇతర రాష్ట్రాలకు మద్యం అక్రమంగా సరఫరా చేసే నొటోరియల్ క్రిమినల్ పిడి యాక్టులో నిందితుడు ఆఫీస్ కానును జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

మధ్యప్రదేశ్ కి చెందినటువంటి ఆఫీస్ ఖాన్ చాలా కాలంగా గోవా నుంచి పలు ప్రాంతాలకు అక్రమంగా మద్యం రవాణా చేస్తూ ఉన్న కేసు ల్లో ఆఫీస్ ఖాన్ నిందితుడిగా ఉన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి తప్పించుగా తిరుగుతున్నటువంటి ఎనిమిది తొడిని వెంటనే అరెస్టు చేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికృష్ణ కి ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు ఒక ప్రత్యేకతేమను ఏర్పాటు చేశారు. ఈ టీం గోవాకు వెళ్లి గోవా పోలీసుల సహకారంతో నిందితుడిని అరెస్ట్ చేసి జహీరాబాద్ కు తీసుకువచ్చారు. జహీరాబాద్ తో పాటు శంషాబాద్ చేవెళ్ల కుత్బుల్లాపూర్ ఇతర ఇతర రాష్ట్రాల్లో అనేక కేసుల్లో నమోదయి ఉన్నాయి. 2016 సంవత్సరంలో నాలుగులోళ్లు మద్యాన్ని అక్రమంగా తెలంగాణకు సర్పంచి చేస్తున్న సమయంలో మద్యాన్ని సీజ్ చేసి పీడీ యాక్ట్ కేసు నమోదు చేశారు. జహీరాబాద్ ఎక్సైజ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరెడ్డి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.



ఐదేళ్ల నుంచి తప్పించుకు దొరుకుతున్నటువంటి నొటోరియల్ క్రిమినల్ ని పట్టుకొని అరెస్ట్ చేయడం పట్ల ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలా సన్ రెడ్డి అభినందించారు.

# అభివృద్ధి ప్రధాత కెసిఆర్

### రాయికోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ

### యువనాయకుడు దాడువై పవన్ కుమార్.


**సత్యమేవ జయతే- రాయికోడ్** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు దాడువై పవన్ కుమార్గురువారం నాడు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం అప్పు చేయకుండా ఉండదు అప్పు చెయ్యని రాష్ట్రం ఏప్పటికీ అభివృద్ధి చెందదు ఇంట్లో మనం నలుగురు ఉంటేనే అప్పు చేసి మనం బ్రతుకుతాము అలాంటిది తెలంగాణలో ఉండే నాలుగు నర కోట్ల ప్రజల అభివృద్ధి కోసం అప్పు చేస్తే తప్పేముంది కెసిఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది. దేశంలోనే తెలంగాణని అగ్రస్థానంలో నిలిపిన ఘనత కెసిఆర్ ది.ప్రపంచంలోనే తెలంగాణకు గుర్తింపు తెచ్చినటువంటి ఒక లెజెండ్ రి కెసిఆర్.తెలంగాణకు ఎన్నో జాతీయ అవార్డులు



తీసుకొచ్చిన అటువంటి మహా నాయకుడు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలంలోనే లక్ష 38 వేల కోట్లు అప్పు చేసి తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కట్టలేదు మీరెందుకు మరి అప్పు చేస్తున్నారు మీరు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేక,మీకు చేతగాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం తప్ప మీకు ప్రభుత్వాన్ని నడపడం చేత కాదని ప్రజలకు ఇప్పటికే అర్థమయిపోయింది మీ వల్ల తెలంగాణ రాష్ట్రాని సర్వనాశనం చేసి మరో 30 సంవత్సరాలు వెనకకి పంపిన ఘనత మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. తెలంగాణ రాకముందు ఎట్లుండే.కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎట్లయింది తెలంగాణ. కెసిఆర్ చేసిన అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు కెసిఆర్ చేసిన అభివృద్ధిలో టెన్ పర్సెంట్ కూడా మీరు చేయలేరు అది మీ నాయకులకు కూడా తెలుసు. ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రపంచంలో అప్పు చేయకుండా ఏ దేశం అభివృద్ధి చెందదు అప్పు చేయకుండా ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి కాదని తెలుసుకొండి సీఎం అని పవన్ కుమార్ హెచ్చరించారు.

# తొక్కిసలాట ఘటనపై జ్యూడిషియల్ విచారణ!

**సత్యమేవ జయతే- ఆంధ్రప్రదేశ్** తిరుపతి తొక్కిసలాట ఘటనపై చంద్రబాబు ృడిషియల్ విచారణకు ఆదేశించారు. ఆరుగురు చనిపోయిన ఘటనలో అధికారుల నిర్లక్ష్యం, మానవతప్పిదమే ఎక్కువగా ఉందని చంద్రబాబు నిర్ధారించారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పు తప్పేనని స్పష్టం చేశారు. మొత్తం ఐదుగురు అధికారులపై చర్యలు తీసుకున్నారు. తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, జాయింట్ కమిషనర్ గౌతమి, టీటీడీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీధర్ లను బదిలీ చేశారు. అసలు తొక్కిసలాట ఘటనకు కారణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎస్పీ రమణకుమార్ తో పాటు గోశాల ఇంచార్జ్ ని సస్పెండ్ చేశారు. జ్యూడిషియల్ విచారణ తర్వాత మిగిలిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు పరిహారం ప్రకటించారు. టీటీడీ నిధుల



నుంచి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా తీవ్ర గాయాలైన ఒక్కొక్కరికి రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. లాగే మృతుల కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం, మొత్తం ఆరుగురికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. 33 మంది క్షతగాత్రులకు ప్రత్యేక దర్శనం చేయిస్తామని ప్రకటించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని.. తిరుమల పవిత్రతను కాపాడేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు.ఈ ఏడు నెలలకాలంలో ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికి దుర్ఘటన దొరికిందని వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారు.తమ శక్తి మేర ఆరోపణలు చేస్తూ.. మీడియాతో హైలెట్ అయ్యేందుకు ప్రయత్నించారు. జగన్ కూడా ఆస్పత్రికి వచ్చి తొక్కిసలాట బాధితుల్ని పరామర్శించారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న నాయిబ్రాహ్మణ నాయకులు

**సత్యమేవ జయతే-ఖమ్మం**తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గారు,నగర కాంగ్రెసు కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్య గారిని నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం



జరిగింది ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా ఈ క్రింది నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెల్మమండల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, నరసమ్మ, దాడిగల ఉపేంద్రమ్మ, వి. చంద్రవెంకటేశ్వరరావు, ఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య, కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు, చింతకాని మండలం సూత్రపు రాంబాబు, వైరా మండలం కేతవరపు నారాయణ, వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ, కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం, తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో

### అధికారులతో కలెక్టర్ సమీక్ష.

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ,



ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం ,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు. దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన కు మెదక్ స్టూడెంట్స్ ఎంపిక



**సత్యమేవ జయతే:మెదక్** జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శన కు మెదక్ స్టూడెంట్స్ ఎంపికైనట్లు డిఈఓ డాక్టర్ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లు తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ప్రదర్శనలో సంజన శ్రీ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మెదక్ విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు.పాపన్నపేట మండలం జడ్పిహెచ్ఎస్ లింగాయపల్లి చీకోడ్ కు చెందిన శివ చైతన్య, మెదక్ యుమన్ గీత హై స్కూల్ కు చెందిన యమున్, మంబోజి పల్లికి చెందిన అంజన, తుప్రాన్ గీత హై స్కూల్ కు చెందిన అఫీఫా ఫాతిమా రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందినట్లు వారు తెలిపారు.జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులుఅందుకున్నట్లు తెలిపారు.ఇదేస్ఫూర్తితో జాతీయస్థాయిలో, దక్షిణ భారత స్థాయిలో రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అడిషనల్ కలెక్టర్ నగేష్ లు అభినందనలు తెలిపారు దక్షిణ భారత స్థాయి ప్రదర్శన ఈనెల 20 నుండి 25 వరకు పాండిచ్చేరిలో జరుగుతుందన్నారు.

## విద్యా బోధన పట్ల నిర్లక్ష్యం వహించవద్దు









### ౙి: మండల విద్యాధికారి శంకర్

**సత్యమేవ జయతే న్యూస్ పుల్కల్**విద్యాబోధన పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించరాదని పుల్కల్ మండల విద్యాధికారి శంకర్ అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని రాయి పాడు మంతూర్ గ్రామాలలో ఉన్న పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు అంతేకాకుండా విద్య పట్ల ఉపాధ్యాయులు ఎలా విద్యను బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడంలో ఉపాధ్యాయులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన అట్టి ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు అంతేకాకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించి వారికి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు అంతే కాకుండా విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించే విధంగా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు అలాగే పాఠశాలల్లో నాణ్యత గల మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందించాలని ఆయన అన్నారు అలాగే ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఈనెల 13 న స్వాతంత్ర్య సమరయోధులు కీ"శే" శివరావు షేట్కార్ గారి వర్ధంతి సర్వధర్మ సమ్మేళనం



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారి తండ్రి కీ॥శే॥ శ్రీ శివరావు షెట్కార్ (మాజీ శాసనసభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు) 29వ వర్ధంతి సభ సర్వధర్మ సమ్మేళనము ఈ సందర్భంగా జరుగుతున్న పనులను యువనాయకులు రాకేష్ షేట్కార్ పర్యవేక్షణ చేసినారు. వారు మాట్లాడుతూ కీ.శే శ్రీ శివరావు షెట్కార్ స్వర్గస్థులై 29 సంలు గడిచాయి. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో శ్రీ శివరావు షెట్కార్ గారు నిర్వహించిన వీరోచిత పాత్ర, సమాజానికి వారు చేసిన సేవ అమోఘమైనది. శ్రీ శివరావు షెట్కార్ గారి ఆశయ, ఆదర్శాలను నేటి తరానికి అందించాలనే సదుద్దేశంతో వారి వర్ధంతి సభను నిర్వహించడం జరుగుచున్నది. కావున జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసి సభను జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది.

తేది 13-01-2025 సోమవారం రోజున మధ్యాహ్నం 12.00 గంలకు స్వర్గీయ శివరావు షెట్కార్ గారి సమాధి వద్ద జరుగును.

ఈ కార్యక్రమము ఓం శ్రీ గురు బసవలింగ పట్టదేవరు, హిరేమఠ్ భాల్కి గారి అధ్యక్షతన జరుగును.

సురేష్ కుమార్ షెట్కార్ ఎంపీ జహీరాబాద్ నగేష్ కుమార్ షెట్కార్జితేంద్రనాథ్ షెట్కార్సాగర్ షెట్కార్ మరియు షెట్కార్ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొనగలరు.

## మైనర్లకు వాహనలు ఇవ్వద్దు..

### మెదక్ ఎమ్ వి ఐ విజయలక్ష్మి



**సత్యమేవ జయతే:మెదక్** అతివేగం , నిర్లక్ష్యం, ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించాలని మెదక్ ఎంవిఐ విజయలక్ష్మి డ్రైవర్లకు సూచించారు.రోడ్డు భద్రతా మాసాన్ని దృష్టిలో ఉంచుకుని గురువారం మెదక్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో భారీ వాహనాలు (లారీ), డీ సి ఎం,ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతర రోడ్డు వినియోగదారుల భద్రతను నిర్ధారిస్తూసురక్షితంగా వాహనాలు నడపాలని కోరారు. మధ్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుడదని తల్లి దండ్రులు సూచించారు. వారికి వాహనాలు ఇవ్వడం వల్ల ఇష్టారీతిన నడపడం వల్ల రోడ్ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.ప్రతి ఒక్కరూరోడ్ భద్రత నియమాలు పాటించాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎవింవిఐ జి.శ్రీనివాస్ రావు ,ఎవింవిఐ శ్రీలేఖ,ఏఓ భాను ప్రకాష్ రిటైర్డ్ ఎంవిఐ హెచ్.గణేష్ సిబ్బంది సందీప్, సంతోష్,శ్రావణి, రవాణా కార్యాలయం సిబ్బంది డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

### గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సత్యమేవ జయతే:మెదక్** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కొడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.

## అనారోగ్యం తో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన దాసరి ఉష గారు




**సత్యమేవ జయతే - పెద్దపల్లి** ఈ రోజు పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ లో ఆరోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొందిన పెద్ద కల్వల మాజీ వార్డ్ మెంబర్ చింతల సంతోష్ కు గుండె సంబంధిత నొప్పి తో బాధపడుతుండగా స్టంట్ వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు గురువారం రోజు ఇంటికి వెళ్లి కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకుడు బోల్లం భూమేష్ , బిఆర్ఎస్ నాయకులు నార్ల శ్రీనివాస్ ,చిట్టవెన వీనిత్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన ఆల్వాల్ వనజ అశోక్...



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట కు చెందిన అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బహదూర్ పల్లి లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వనజ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.పాఠశాల కరస్పాండెంట్ స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుండి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ ( క్యుఎంఆర్ఎస్పిఎ ) ప్రధాన కార్యదర్శి గా, మండల అధ్యక్షురాలుగా, ట్రస్మా మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలులుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వనజ అశోక్ కు పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.గత కొన్నేళ్లుగా గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అలాగే టీచింగ్ - నాన్ టీచింగ్ స్టాఫ్ కు కూడా హెల్త్ కార్డులు అందించేలా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించిందుకు చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని వనజ తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందించిన డిప్యూటీ మేయర్, బాచుపల్లి సీఐ, స్థానిక కార్పొరేటర్



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ లో ఎస్‌బీఐ లైఫ్ అండ్ 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా 191 ఎన్టీఆర్ నగర్ శివాయలం గ్రౌండ్ ఎదురుగా నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసీబీ డైరెక్టర్ ఆమనగల్లు కడ్తాల్ పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్ గంప వెంకటేష్ గుప్త లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చక్కటి ముగ్గులు వేసిన మహిళలను అభినందిస్తూ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ,మరియు తృతీయ విజేతలకు బహుమతులను అందచేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్‌బీఐ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, స్పాన్సర్స్ కాళ్ళకూరి కాశీ విశ్వనాథ్ (డివిజనల్ మేనేజర్ ఎస్‌బీఐ కేపీహెచ్ బీ (బ్రాంచ్) కదిరే మధు (సీనియర్ టెర్రిటరీ మేనేజర్), దుగ్గి ప్రదీప్ (ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్) 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభా రాణి, కాలనీ వాసులు రాజేష్, ఉపేందర్, మల్లేష్,నర్సింహా నాయక్, శేఖర్ మోహన్, శేఖర్, జితేందర్, దత్తు,మహేందర్, జితేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవంలో కొలన్ హన్మంత్ రెడ్డి



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.

అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ గా శ్రీనివాస్ చారీ, రవీందర్, రాజు, వేణు గౌడ్ లు నియమితులైన సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మ రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సత్యమేవ జయతే-కొత్తగూడెం** కొత్తగూడెం నియోజకవర్గం ,సుజాతనగర్ మండలం,సింగభూపాలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని చెవుల.నర్సింహరావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్




**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంలో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధించుటకై పలు కీలకమైన విషయాలను తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారితో చర్చించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారికి, అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారత మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు నాయకులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పిరమిడ్ ధ్యాన ప్రచారకులు దత్తు మాస్టర్, పీపుల్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ నిర్మల రాణి మరియు వివిధ జిల్లాల ప్రముఖులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



**సత్యమేవ జయతే-కొత్తగూడెం** కొత్తగూడెం లోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు బడుగు నరసింహారావు-వరలక్ష్మి దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలోపాల్గొని చిన్నారి శరణ్యని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు,వీరితో పాటుగా ఓబీసీ నాయకులు బొబ్బాల.వెంకట్ యాదవ్, చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు.శంకర్, బుంగా. శీను , బడుగు.రాములు, కడియాల పుల్లయ్య,అన్వర్ హుసేన్, దాసరి. రామారావు,బడుగు నగేశ్, ఎలమందల.నాగయ్య మరియు బందుమిత్రులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ




**సత్యమేవ జయతే-నారాయణఖేడ్** విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి నారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని జుకాల్ శివారులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆద్వర్యంలో నిర్వహించబడిన క్రీడల ముగింపు సందర్బంగా గెలిచినా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామాలతో పాటు క్రీడాలు కూడా చాలా అవసరమని నేటి ప్రపంచంలో ఆరోగ్యం మించినది ఏది ఉండదని కనుక వ్యాయామం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో స్పోర్ట్స్ ఇంచార్జి పోసెట్టి, కోఆర్డినేటర్ రాములు , అధ్యాపకులు ఎన్ హరి, హవప్ప, అరుణ్, షాబాజ్ ,జగదేవీ ,ఫిరోజ్ శ్రీశైలం ,కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చట్టాల పైన మగాన కలిగి ఉండాలి





**సత్యమేవ జయతే -సంగారెడ్డి** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బా పూలే ,బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ,సంగారెడ్డి, , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.మరియూ జడ్జి గారు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు.మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు మహాత్మా జ్యోతి బా పూలే ,బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ,సంగారెడ్డి, , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.మరియూ జడ్జి గారు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు.

మరియుఅక్కడ హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే తిండి , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు.

ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను బలోపేతానికి ప్రభుత్వం చర్యలు






## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే:మెదక్** విద్య వ్యవస్థను బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ , ఎస్సి హాస్టల్ ను సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ ను పరిశీలించారు.మెనూ అమలు తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చంపేస్తోన్న చలి తీవ్రత.. మరో మూడ్రోజులు జాగ్రత్త

**సత్యమేవ జయతే - తెలంగాణ** తెలంగాణలో చలి తీవ్రతసింగల్ డిజిట్కే ఉష్ణోగ్రతలుమరో మూడ్రోజులు జాగ్రత్త

తెలంగాణలో చలిపులి పంజా విసురుతోంది. చాలా ప్రాంతాల్లో సింగిల్ డిజిట్కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మరో మూడ్రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు అలర్ట్ జారీ చేశారు.



తెలంగాణలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. గత 10 రోజుల క్రితం సాధారణంగా ఉన్న ఉష్ణోగ్రత్రలు ఉన్నట్లుండి తగ్గుతున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో చలి పులి పంజా విసురుతోంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రావాలంటేనే జంకుతున్నారు. చలి, దట్టమైన పొగ మంచుతో పాటు ఈశాన్య గాలులు 4 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, సంగారెడ్డి జిల్లాలో సింగిల్ డిజిట్కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆయా జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో 10 డిగ్రీల సెల్సియస్లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 14 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలను నమోదవుతున్నాయి. నగరవాసులు ఉదయం వేళల వాకింగ్కు రావాలంటే భయపడుతున్నారు. పొగమంచు కారణంగా గాలిలో తేమ శాతం కూడా తగ్గిందని అధికారులు చెబుతున్నారు. మరో మూడ్రోజులు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న క్రమంలో చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్త వహించి ఎండ వచ్చేవరకు బయటకు రాకూడదని వైద్యులు సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా 65 ఏళ్లు దాటిన వృద్ధులు, రెండేళ్లలోపు చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. శ్వాసకోస సంబంధిత సమస్యల వస్తాయని.. వైరల్ ఇన్ఫెక్షన్లు దాడి చేసే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. మొదట జలుబు సోకి, తర్వాత వైరస్లతో న్యుమోనియా, ఫ్లూ లాంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని అంటున్నారు. ఆరోగ్యం విషమించే ప్రమాదం కూడా ఉందని జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

వృద్ధుల్లో అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ వస్తుందని.. దీని కారణంగా శ్వాస ఇబ్బందితోపాటు దగ్గు తీవ్రమవుతుందని అంటున్నారు. ఇక ప్రధాన రహదారులపై దట్టమైన పొగ మంచు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తుంది. వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# దిల్ రాజు సినిమాను తిరస్కరించాలి.. బెనిఫిట్ షోలపై మండిపడ్డ రసమయి బాలకిషన్

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : తెలంగాణ ప్రజల సంస్కృతిని అవమానించేలా మాట్లాడిన దిల్ రాజు సినిమాను తిరస్కరించాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్తో కలిసి రసమయి బాలకిషన్ మీడియాతో మాట్లాడారు.

నేను నిజాయితీగా, మాట మీద నిలబడుతానని పొంకనాలు పలికిన రేవంత్ రెడ్డి.. రాత్రికి రాత్రి గేమ్ ఛేంజర్ సినిమాకు బెనిఫిట్ షోలు, అదనపు షోలకు జీవో జారీ చేశారు. దీనిపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వీళ్లేమన్న దేశభక్తులా..? దేశ రక్షణకు పాటు పడుతున్నారా..? అదనపు, బెనిఫిట్ షోలు ఎందుకు అని రేవంత్ రెడ్డి మొన్నటికి మొన్న మాట్లాడారు. ఇవాళ దిల్ రాజుకు రేవంత్ రెడ్డి ఎంతకు అమ్ముడు పోయారు..? కేవలం నాలుగు షోలు ఉంటాయి. కానీ తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి పోయి గేమ్ ఛేంజర్ చూడాల్నట. మరి గేమ్ ఛేంజర్కు నిన్ను ఏం గేమ్ ఛేంజర్ చేశాడో చెప్పాలి అని సీఎం రేవంత్ రెడ్డిని రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో దిల్ రాజు లేడు. దిల్ రాజు దిల్ ఎప్పుడు ఆంధ్రా వైపే. ఉద్యమ సమయంలో చెప్పాం.. ఇవాళ కూడా అదే చెబుతున్నాం. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఆడియో



ఫంక్షన్లో మాట్లాడిన మాటలను తెలంగాణ ప్రజలు మరిచిపోలేదు. మటన్ ముక్కకు, కల్లును మాత్రమే ఆరాధిస్తారు.. సినిమాలను ఆరాధించరు అని దిల్ రాజు మాట్లాడిండు. ఇంత అవమాకరమైన మాటలు మాట్లాడిన దిల్ రాజు సినిమాను తెలంగాణ ప్రజలు తిరస్కరించాలి. తెలంగాణ సంస్కృతిని అవమానించారు. తెలంగాణలో బతుకైనా, చావైనా, పండుగైనా కల్లు ఉంటది.. మటన్, చికెన్ ఉంటది. నీవు తీసిన బలగం సినిమాలో కూడా ఆత్మ శాంతించాలని కల్లు పెట్టి, మటన్ పెట్టి చూపించావ్. నల్లి బొక్క మీద, కల్లు మీద, ప్రజల సంస్కృతి మీద ఆప్యాయతల మీద నీవు తీసిన సినిమాను ఆదరించారు. నీవు ఆ ఆదరణను, కృతజ్ఞతను మరిచిపోయావు. బలగం సినిమాను గొప్పగా ఆదరించారు. కానీ ఇవాళ నీవు వారినే అవమానిస్తున్నావ్. కేవలం నీ సినిమాల కోసం ఆంధ్రా వ్యక్తులను పొగుడుతూ మాట్లాడడం సరికాదు. సీఎం ఎంతకు అమ్ముడు పోయాడు. మీ బెనిఫిట్ కోసమే బెనిఫిట్, అదనపు షోలను ప్రదర్శిస్తున్నారా..? అని ప్రజలు అడుగుతున్నారు. ప్రశ్నించే వ్యక్తులపై కేసులు పెడుతున్నవ్.. ఆరు గ్యారెంటీలను మరిచిపోయావు. తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారు. అదనపు షోలకు అనుమతి ఇచ్చేది లేదని సినిమాటోగ్రఫీ మంత్రి మాట్లాడిండు. ఆయన కూడా దీనిపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది అని రసమయి బాలకిషన్ డిమాండ్ చేశారు.

సత్యమేవ జయతే
శుక్రవారం 09 జనవరి 2025

# తెలంగాణలో కింగ్ ఫిషర్ బీరు ధర రూ.270కు పెరుగుతుందా..?

**బీర్ల ధరలు పెంచాలని అడుగుతున్నారు**

**బేవరేజ్ సంస్థ అడిగినట్లు రేట్లు పెంచితే ప్రజలపై భారం**

**ఒత్తిళ్లకు మా ప్రభుత్వం లొంగదు: మంత్రి జూపల్లి**

**ప్రభుత్వం కీలక ప్రకటన**



సత్యమేవ జయతే – తెలంగాణలోని మందుబాబులకు బ్యాడ్‌న్యూస్. రేట్లు పెంచనందుకు బీర్ల స్టాక్ పంపమని బేవరేజ్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు యు.ఎల్.బి సంస్థ ఎక్సైజ్ అధికారులకు లేఖ రాశారు. అయితే బేవరేజ్ సంస్థ అడిగినట్లు రేట్లు పెంచితే ప్రజలపై భారం పడుతుందని ఎక్సైజ్ మంత్రి జూపల్లి వెల్లడించారు. బీరు ధర రూ.270కు చేరే ఛాన్స్ ఉందన్నారు.తెలంగాణలో పండగైనా.. పబ్బమైనా.. మంచైనా.. చెడైనా.. చాలా ఇళ్లలో ముక్కతో పాటు సుక్క ఉండాల్సిందే. మద్యం లేకుండా దావత్‌లు, పండగలు జరగవంటే అతిశయోక్తి కాదు. తెలంగాణలో తాగుడు బానిసత్వం కాదు.. అలవాటు పడిన ఓ సాంప్రదాయం అనే మాట కూడా ఉటుంది. మరో నాలుగు రోజుల్లో సంక్రాంతి పండగ ఉన్న మందుబాబులు ఇప్పట్నుంచే ప్లాన్లు వేసుకుంటున్నారు. ఇటువంటి తరణంలో మందుబాబులకు బీర్ల తయారీ సంస్థలు షాకింగ్ న్యూస్ చెప్పాయి. తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ సంస్థ.. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు బీర్లు సరకు సరఫరా చేయలేమని స్పష్టం చేసింది. ఈ సంస్థ కింగ్ ఫిషర్ బీర్లు తయారు చేస్తుండగా.. ఇక నుంచి సరఫరా చేయమని తేల్చి చెప్పింది.

గత రెండేళ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు ధరలు పెంచాలని విన్నవించినా పట్టించుకోకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ శాఖకు ఆ సంస్థ ప్రతినిధులు లేఖ రాశారు. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా.. మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా కింగ్ ఫిషర్ బీర్లకే ఉంటుంది. దాదాపు 75 శాతం వాటా యూబీఎల్ కంపెనీదే. ప్రస్తుతం టీజీబీసీఎల్ దగ్గర 14 లక్షల బీరు కేసుల స్టాక్ ఉండగా.. తెలంగాణలో నెలకు సగటున 40 లక్షల కేసుల వినియోగం జరుగుతోంది. పండగ వేళ షాకింగ్ న్యూస్ చెప్పటంతో మందుబాబులు లోబోదిబోమంటున్నారు.ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. యూబీఎల్ సంస్థ తమకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకొని బీరు ధరలు పెంచాలని డిమాండ్ చేస్తోందన్నారు. బీరు ధర 33.10 శాతం పెంచాలని కోరుతోందని.. ఇలా చేస్తే కింగ్‌ఫిషర్ ప్రీమియం బీరు రూ.150 నుంచి రూ.210కి, స్ట్రాంగ్ బీరు ధర రూ.160 నుంచి రూ.220కి, కింగ్ ఫిషర్ అల్ట్రా బీరు ధర రూ.210 నుంచి రూ.270కి పెరుగుతాయని చెప్పారు. అయినా ఆ సంస్థ ఒత్తిడికి ఏమాత్రం లొంగేది లేదని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటకలో బీరు ధర రూ.190, ఏపీలో రూ.180, మహారాష్ట్రలో రూ.200 ఉండగా తెలంగాణలో మాత్రం రూ.150కే లభిస్తుందన్నారు.

మద్యం ధరల పెంపు అంశం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటీ పరిధిలో ఉందని వివరించారు. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ధరలు సవరించినా.. ఆ సంస్థ అడిగిన ప్రకారం భారీగా పెంచబోమని అన్నారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా బీర్ల ధరలు ఉండేలా చూస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. ఇప్పటివరకు ఆ సంస్థకు రూ.1130.99 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష



జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు పసుల చరణ్ గారి కుమారుడి మొదటి సంవత్సర పుట్టిన రోజు వేడుకలు

ఈ వేడుకకు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారి తో పాటు హాజరైన దాసరి ఉష గారు

సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ పట్టణం లోని ఆర్య ఫార్మ్ లో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పసుల చరణ్ గారి కుమారుడు మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు మరియు పెద్దపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు.

ఈ కార్యక్రమంలో చిన్నకల్వల ఎంపిటిసి గుర్రం సంపత్, తెలంగాణ జాగృతి నాయకుడు బొల్లాం భూమేష్, చిట్టవేణి వినీత్, ఆముదాల అరుణ, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ సప్లై కార్మికులకు పెరిగిన వేతనం అమలు చేయాలి

**కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలి**



సత్యమేవ జయతే– సంగారెడ్డి ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రా కార్మికులు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు, వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనం 1000 రూపాయలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని అన్నారు గత సంవత్సరం నుండి వాటర్ సప్లై కార్మికులకు 1000 పెంచకపోవడంలో మతలబు ఏముందని అన్నారు కార్మికులకు అందరికీ పెంచాల్సిన ప్రభుత్వము కార్మికుల మధ్య వ్యత్యాసం చూపించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు కార్మికులకు వేతనాలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ మాత్రము వేతనాలు పెంచకపోవడం ఏమని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు 26,000 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని ఆయన అన్నారు ఇలాంటి తరుణంలోనే మున్సిపల్ లో పనిచేసిన కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, సంగమేశ్వర్,జనార్ధన్, రాజు శ్రీనాథ్, తాజుద్దీన్ కృష్ణ, గోవర్ధన్,కృష్ణ నాగరాజు మల్లేశం యాదగిరి పాల్గొన్నారు

## సౌకర్యాల కల్పనలో మోడల్ గా దూసుకు వెళ్తున్న ముక్టాపూర్ ప్రాథమిక పాఠశాల



సత్యమేవజయతే నారాయణఖేడ్సమాజంలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లుతున్న సమయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వాళ్ల శ క్తిని ధారపోసి ప్రభుత్వ పాఠశాలలు దేవాలయం తో సమానమని ఆ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లల విద్యాభివృద్ధికై పాటుపడుతూ ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించేలా ఆ పాఠశాల అధ్యాపక బృందం పాఠశాలలో ఎన్నో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ ఈ సౌకర్యాల కల్పనలో దాతలను సైతం ఈ పాఠశాల అభివృద్ధిలో మమేకం చేస్తూ విధులలో చేరిన ఆరు నెలల లోపే పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాల. అది మారుమూల ప్రాంతమైన నాగలి గిద్ద మండలంలోని ముక్టాపూర్ ప్రాథమిక పాఠశాల అది. ఈ పాఠశాలకు ఏదో ఒకటి చేయాలి మార్పు తేవాలి అనే నినాదంతో ఆరు మాసాలలో 20వేల రూపాయలతో పాఠశాలకు సీసీ కెమెరాలను సమకూర్చి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఫర్నిచర్ రకరకాల వాటికి మంచి రక్షణగా నిలిచింది. అలాగే దాదాపు 18 వేల రూపాయలతో విద్యార్థులకు ఆకట్టుకునేలా ఆహ్లాదకరంగా గోడలపై రంగురంగుల చిత్రాలతో విద్యార్థులకు ఉపయోగపడే వివిధ రకాల వర్ణమాల ఎక్కాల ఏ బి సి డి ల చార్టులను వేసి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు పరిగెత్తుకొని వచ్చేలా చేయనైనది. పేద విద్యార్థులకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది.కానీ విద్యార్థులకు సురక్షితమైన తాగడానికి నీళ్లు లేవని ఉపాధ్యాయ బృందం ప్రతిరోజు రెండు మూడు మినరల్ వాటర్ బాటిళ్లు తెచ్చి విద్యార్థులకు మంచినీళ్లు తాగిస్తున్నారు. ఇలాంటి సత్కార్యాలు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ బాబు శెట్టి ఉపాధ్యాయులు లింగమేశ్వర్, సంగమేశ్వర్, శేరికార్ రమేష్ లకు ముక్టాపూర్ గ్రామ ప్రజలు గ్రామ యువకుల తరపున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు రాయికోడ్ మండల మరియు గ్రామ నివాసినిరాలు శ్రీమతి అరుణ జ్యోతి గారికి సియంఆర్ఎఫ్ చెక్కు 16500/– రూపాయలను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,బాబు రావు,విష్ణువర్ధన్ రెడ్డి,విఠల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో పతంగుల పండుగ



సత్యమేవజయతేబినారాయణఖేడ్మనూర్ మండలం డోవూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పతంగుల పండుగను (ఖైట్ పెస్టివల్) ఘనంగా నిర్వహించడము జరిగింది.ఈవేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు అధ్యాపక బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పని చేస్తుండగా, వారికి ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలు చెల్లించాల్సి ఉంది. వారందరికీ ప్రతి నెలా గ్రీన్ చానెల్ ద్వారా జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనులపై ముఖ్యమంత్రి మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బిల్లులను తొందరగా చెల్లించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని, వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలని చెప్పారు.

కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదలయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాబట్టుకోవాలని ముఖ్యమంత్రి గారు అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు ధనసరి సీతక్క , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు , వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి కె.జానారెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎవరూ లేని అమ్మకు అంతక్రియలు నిర్వహించిన ఫౌండేషన్.

**అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన పృథ్వీరాజు గారు**



సత్యమేవ జయతే–పటాన్చెరు మండలం బానూర్ గ్రామానికి సమీపంలో ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు సుమారు(80సం) బస్టాండ్ వద్ద తిరుగుతూ కనిపించారు. వృద్ధురాలు(అమ్మ) రోడ్డు సమీపంలో పడుకున్నప్పుడు కాలి మీద గుర్తు తెలియని టూ వీలర్ వాహనం వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయం అయ్యింది. ఎటువంటి వైద్యం అందకుండానే చాల రోజులు జీవించింది. జంగయ్య అనే గ్రామస్థుడు మానవతా హృదయంతో ముందుకు వచ్చి, అమ్మను పటాన్చెరు ఇంద్రేశం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆమెకు వైద్య చికిత్స అందించి, కావాల్సిన అన్ని సౌకర్యాలు అందించారు. ఆరు నెలల పాటు అమ్మ (వృద్ధురాలు) ఆశ్రమంలో ఆరోగ్య సంరక్షణతో బతికారు. అకస్మాత్తుగా ఈ రోజు ఉదయం అమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన %వీణ=% ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువకులు %వీణ=% ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, జంగయ్య, వాసు, పుల్లారెడ్డి, అశోక్ కలిసి మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. %వీణ=% ఫౌండేషన్ సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తూ, సేవా భావాన్ని ప్రోత్సహిస్తోంది. మానవత్వం మరియు బాధ్యతతో నిండిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరినీ సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రేరేపిస్తుంది.

## సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో ఎంప్లాయిస్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




సత్యమేవ జయతే సంగారెడ్డి ప్రతినిధి: జనవరి 9: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 2025 క్యాలెండర్ యూనియన్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంగారెడ్డి ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, ట్రెజరర్ రమేష్ బాబు ,వైస్ ప్రెసిడెంట్ రాము, యూనియన్ సభ్యులు మనోహర్ ,విజయ్, రమేష్ ,ప్రభుదాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


## కేటీఆర్ గారూ.. సత్యం మీ వైపే ఉంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : కేటీఆర్ గారూ.. ఏసీబీ కేసులో చింతించాల్సిన పని లేదు.. సత్యం మీ వైపే ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కోసం మీరు విత్తనం నాటారు. ఇది మిలియన్ల డాలర్ల పెట్టుబడిని తీసుకువచ్చేది, తెలంగాణ యువతకు వేల ఉద్యోగాలను సృష్టించేది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ప్రతీకారంతో మత్తులో ఉన్న రేవంత్ రెడ్డి, అజ్ఞానంతో తెలంగాణ రాబరీ వ్యాలీ(%ు=ు%) కోసం విత్తనాలు నాటడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణను పట్టపగలే అతని కుటుంబం, అనుచరులు దోచుకోవచ్చు. సత్యానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న యుద్ధం ఇది. విషానికి, విజన్‌కు మధ్య జరిగే పోరాటం ఇది. చరిత్ర ఎల్లప్పుడూ నిజం వైపే ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# నల్లమలలో జంగిల్ సఫారీ.. అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్తరించి ఉంటుంది. తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం. ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి. రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి. వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు. ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు. ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు. వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరెటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్టీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి. ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామా. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషధ మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే సెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం. ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

### ముఖ్యాంశాలు

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది. మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది. ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.


### ఎలా చేరుకోవాలి

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

### ఎక్కడ ఉండాలి


మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి.. హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

### స్పెయిన్..

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

### స్విట్జర్లాండ్..

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు. ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.


### లండన్..

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది.

ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

## ఎడిటోరియల్

# కొంచెం జాగ్రత్త



చైనాలో తాజాగా వైరస్ వ్యాప్తితో ఊపిరి తిత్తుల సంబంధిత వ్యాధి రోగులు తామరతంపగా పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. హ్యూమన్ మెటా న్యూమో(హెచ్.ఎమ్.పి) వైరస్ కారకంగా తెలియవస్తోంది. అదే వైరస్ కేసులు ఇతర ప్రపంచ దేశాల్లో కూడా రిపోర్ట్ అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేసింది. భారత్‌లో బెంగుళూర్‌లో రెండు కేసులు బయటపడ్డాయి. అయితే వాటికీ, చైనాలో కేసులకు సంబంధం లేదని ఐసీఎమ్మార్ ప్రకటించింది. అది ఊరట. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండడం అవసరం. కోవిడ్ వ్యాప్తిలో జరిగిన అనుభవాల ఆధారంగా కొంత జాగ్రత్త పాటించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వైరస్ వ్యాప్తి పట్ల సమాచారం వెంటవెంటనే అందజేసేటట్లు చూడాలి. చైనా, ఇతర దేశాల్లో పరిస్థితుల్ని దగ్గరగా గమనించాలి. ప్రజారోగ్య విభాగాల్ని, సంబంధిత యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలి. ఆక్సిజన్ నిల్వలు, సిబ్బంది, సపోర్ట్ సిస్టమ్‌లను సిద్ధం చెయ్యాలి. వీటన్నింటి కన్నా ముఖ్యంగా వ్యాప్తి నివారణ అంశాలపై దృష్టి పెట్టాలి. మాస్కుల వినియోగం, చేతుల శుభ్రత, గుంపుల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కలిగించాలి. కరోనా సమయంలో పాటించిన జాగ్రత్తలను ప్రజా సమూహాలు మళ్లీ అలవర్చుకోవాలి. ముఖ్యమైన విషయమేమిటంటే ఈ హెచ్.ఎమ్.పి వైరస్ కొత్తది కాదు. ప్రమాదకరమైనదీ కాదు. 2001 నుండి తెలిసిందే. పిల్లల్లో శ్వాస సంబంధిత వ్యాధుల్లో 12 శాతం దీని వల్లే వస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్లలో ప్రమాదకరంగా మారవచ్చు అన్న ఉద్దేశ్యంతో జాగ్రత్త పడాలి. శీతాకాలంలో సహజంగానే వైరస్ వ్యాప్తి ఎక్కువ. కాబట్టి కేసులు ఎక్కువ కనబడతాయి. నివారణ జాగ్రత్తలతో వ్యాప్తిని వీలైనంత తగ్గిస్తే వ్యాధి భారం సమాజంలో తగ్గుతుంది. ఆ కోణం లోనే ఆలోచించి, తదనుగుణంగా ఆచరిస్తే సరిపోతుంది.

# ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలి!

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం త్వరలోనే ఈ భూగోళంపై అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారనుంది. అందువల్ల వ్యక్తిగత, సమిష్టి స్వేచ్ఛల పరిరక్షణకు, పెంపునకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించాల్సిన ప్రత్యేక బాధ్యతను ఈ 75 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తీసుకు వచ్చాయి. భారత త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడుతుండగా ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా అభివాదం చేస్తుంటే, ఆ పతాకంలోని మువ్వన్నెలు సమ్మిళితమైన సంస్కృతిని మనకు గుర్తు చేయాలి. ఈ సంస్కృతే ప్రపంచంలోని విశిష్టమైన, అతి గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. ఈ చారిత్రక సందర్భంగా, నిరంకుశపూరితమైన అహంకారం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు అనుమతించబోమని లేదా విద్వేషాలను రెచ్చగొట్టి భారతీయుల సమైక్యతను దెబ్బ తీసేందుకు అనుమతించ బోమని మనం తీర్మానించుకోవాలి. జాతీయ పతాకానికి మనం ఘనంగా సమర్పించగలిగిన వందనం ఇదే. ఉక్కిరిబిక్కిరి చేసిన వలస పాలన నుండి బయటపడి విస్తృతమైన బ్రిటీష్ పాలిత భూభాగాలు, సంస్థానాల నుండి ఒక దేశంగా భారత్ ఆవిర్భవించింది. ఈ ఐక్యత ఏదో రాత్రికి రాత్రే హఠాత్తుగా సాకారమై పోలేదు. మహాత్మా గాంధీ రగిల్చిన స్ఫూర్తితో, విదేశీ పాలనను అంతమొందించాలని భావించే భారతీయులందరినీ సమైక్య పరిచిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇది సాకారమైంది. బహుళ భాషలు, మతాలు, కులాలు, సామాజిక హోదాలతో నిమిత్తం లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా భారతీయులందరినీ ఈ ఉద్యమం ఏకం చేసింది. ఆ సమైక్యత భారత దేశానికి చాలా అమూల్యమైనది. భారతీయ గుర్తింపును చిన్నాభిన్నం చేసే మతోన్మాద విచ్ఛిన్నకర, భాషాపరమైన దురభిమానంతో కూడిన, నిర్లక్ష్య పూరితమైన కులతత్వ, లింగ వివక్షతతో కూడిన ప్రచారాల ద్వారా ఈ సమైక్యతను చెదిరిపోనివ్వరాదు. భారతీయులపైకి భారతీయులనే పురిగొల్పడం ద్వారా అటువంటి ఎత్తుగడలు తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలను కలిగించవచ్చు. కానీ, మహత్తర దేశంగా ప్రగతి వైపు సాగే భారతదేశపు పంథాను బీటలు వారుస్తాయి. లేదా అడ్డంకులను సృష్టిస్తాయి. వలస పాలన మన సంపదలను దోచేసింది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పేద వర్ధమాన దేశంగా మనం జీవితాన్ని ఆరంభించాం. ఆ స్థాయి నుండి నేడు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు కీలకమైన, ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఆవిర్భవించే స్థాయికి ఎదిగాం. 1991లో ప్రారంభించిన ఆర్థిక ఉదారవాద విధానాలు మన ఆర్థికాభివృద్ధిపై నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. అదే సమయంలో, దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక అసమాతల అంతరాన్ని తగ్గించడమనేది ప్రభుత్వ విధాన ప్రధాన సూత్రంగా మారింది. అందరినీ కలుపుకుని పోయేలా సమ్మిళిత ఆర్థిక వృద్ధి పంథాను మనం కొనసాగిస్తున్నందున, ఆదాయ అంతరాలను మరింత విస్తరిస్తూ, సంక్షేమ ప్రయోజనాలను కేవలం ఎంపిక చేసిన కొద్దిమంది వ్యాపారవేత్తలు మాత్రమే అనుభవించడానికి మనం అనుమతించరాదు.

పాధి కల్పించలేని అభివృద్ధి ఏ ఆర్థిక వ్యవస్థకూ సురక్షితమైనది కాదు. నిరుద్యోగం మన మానవ వనరులను గరిష్టంగా ఉపయోగించడానికి అనుమతించకపోవడమే కాకుండా సామాజిక అసమ్మతి, విభజన రాజకీయాలు పాదుకొనడానికి కూడా వెసులుబాటు కల్పిస్తుంది. రాబోయే పాతికేళ్ళ స్వతంత్ర భారతం వైపుగా మనం పయనిస్తున్నందున, విద్య, నైపుణ్యాలు, అనువైన ఉపాధి, యువ పారిశ్రామికవేత్తలకు, ఆవిష్కర్తలకు తోడ్పాటునందించడం ద్వారా యువతరాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవడం మన లక్ష్యంగా వుండాలి. ఇందుకు విద్య, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా సులభంగా రాకపోకలు అవసరం. మతోన్మాద, భాషాపరమైన అడ్డంకులు అటువంటి రాకపోకలను ఆటంకంగా తయారవుతాయి. అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రమాదాన్ని భారతీయ పారిశ్రామికవేత్తలు కచ్చితంగా గుర్తించాలి. జాతీయ ఐక్యత కోసం తమ గళమెత్తాలి. విచ్ఛిన్నకర, విభజన రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నపుడు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకోరాదు. స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతదేశంలోని వివిధ సాంకేతిక సంస్థలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అవార్డులు గెలుచుకున్నాయి. ఈ సంస్థల్లో చదివిన అనేకమంది విద్యార్థులు అంతర్జాతీయ పేరు ప్రతిష్టలు సాధించారు. మన రోదసి, సముద్రాల అధ్యయన శాస్త్రం, అణు కార్యక్రమాలు ఇవన్నీ కూడా మనల్ని ఎంపిక చేసిన దేశాల జాబితాలో నిలిపాయి. ఈ దేశాల శాస్త్రీయ పరాక్రమాలు, సాంకేతిక నైపుణ్యాలను యావత్ ప్రపంచం గుర్తించి, గౌరవించింది. విద్యాపరమైన సమగ్రతను పణంగా పెట్టి సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసే నాయకత్వం వల్ల మన శాస్త్రీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అణగదొక్కబడితే అది చాలా దురదృష్టకరం. ప్రాచీన కాలం నుండి భారత్ గర్వించదగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను కలిగి వుంది. కానీ, మన శాస్త్రీయ సమాజానికి అప్రతిష్టను తీసుకువచ్చే కుహనా సైన్స్‌కు ఒక ముసుగుగా లేదా సాకుగా మారరాదు. ప్రపంచ దేశాల సమూహంలో, సూత్రబద్ధమైన వైఖరులు అనుసరించినందుకు, వలస పాలనను వ్యతిరేకించినందుకు, రెండు అధికార గ్రూపులు ప్రపంచ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న వేళ మానవ హక్కులను సమర్థిస్తూ, శాంతి ప్రయోజనాలను పెంపొందిస్తూ అలీనోద్యమానికి నాయకత్వం వహించినందుకు భారతదేశం అపరిమితమైన గౌరవాన్ని పొందింది. మన పొరుగు దేశాలతో మన సంబంధాలు చాలా వరకు సామరస్యంగా వుంటాయి. కొన్ని దేశాలతో ఘర్షణలు వున్నప్పటికీ, శాంతియుత సహజీవనానికి వెసులుబాటు కల్పించేలా అవగాహనా వారధులను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. ప్రపంచ దేశాల్లో సరికొత్తగా తలెత్తే ఘర్షణలు, కొత్తగా రూపొందే పొత్తులు వున్నప్పటికీ ఈ వైఖరులనే మనం కొనసాగించాల్సిన అవసరం వుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో విశ్వసనీయ, గౌరవనీయ, మిత్ర దేశంగా మనం పరిగణించడం చాలా కీలకం. వ్యక్తిగత వైఖరులపై ఆధారపడి మన విదేశాంగ విధానం నడవడానికి మనం అవకాశమివ్వరాదు. సమర్థులైన దౌత్యవేత్తల మద్దతుతో, తెలివైన నాయకత్వం ద్వారా స్పష్టమైన చొరవలను అనుసరించాల్సి వుంది.

యువత ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను పెంపొందించడంపై భారత్ తప్పనిసరిగా దృష్టి కేంద్రీకరించాలి. పోషకాహార లోపంతో సరైన ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత వంటి సమస్యలు పునరుత్పాదక వయస్సులో వున్న మన పిల్లలు, మహిళల్లో ఎక్కువ శాతాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఇటీవల చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5) మనకు గుర్తుచేస్తోంది. ఇతర రంగాల్లో ముఖ్యంగా నీరు, పారిశుధ్య రంగాల్లో పోషకాహారానికి ప్రాధాన్యమిచ్చే విధానాలను మనం ముందుకు తీసుకెళ్ళినప్పటికీ నిర్దిష్టంగా పోషకాహార కార్యక్రమాలు చేపట్టేందుకు మనం హామీ కల్పించాల్సిన అవసరం వుంది. మన ఆరోగ్య వ్యవస్థలో వున్న అనేక రకాల బలహీనతలను కోవిడ్ వెల్లడించింది. వ్యాధి పట్ల అప్రమత్తత, నిఘా దగ్గర నుండి ఆరోగ్య సంరక్షణ నిబంధనల వరకు ఆరోగ్య సేవల సామర్థ్యాలను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుంది. వివిధ రాష్ట్రాల ఆరోగ్య వ్యవస్థల పని తీరు, సామర్థ్యాల్లో అనేక తేడాలు వున్నాయి. ఆరోగ్య రంగంలో రాష్ట్రాలు మరింతగా పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి. ఆరోగ్య ప్రామాణికాల్లో వెనుకబడిన రాష్ట్రాలకు మరింత తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కూడా పెట్టుబడులు పెట్టడం ముఖ్యం. అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తూ, తగిన ఆర్థిక రక్షణ కల్పించడం సార్వజనీన ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా వుండాలి. దేశవ్యాప్తంగా దీన్ని ఏకరీతిన మనం సాధించాల్సి వుంది. %కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆనందాన్ని, అలాగే దేశ విభజన వల్ల ఎదురైన బాధాకరమైన విషాదాలను రెండింటినీ పద్నాలుగేళ్ళ బాలుడిగా నేను అనుభవించాను. ఇలాంటి అసమ్మతి, విద్వేషం మరోసారి అనుభవంలోకి రాకుండా ఒక దేశంగా భారత్ బలంగా ఎదగాలని నేను ఆశించాను. ఈనాడు, భారత్ ఏదైతే సాధించిందో అందుకు గర్వంగా వుంది. ఈ మహత్తర దేశ భవితవ్యం గురించి కూడా చాలా ఆశాభావంతో వున్నాను. అయితే, సామాజిక సామరస్యతను కలుషితం చేసేలా, ప్రజలను విభజించేలా వేర్పాటువాద నినాదాలు, మతోన్మాద స్పర్థలు తలెత్తడం గురించి కూడా నేను ఆందోళన చెందుతున్నాను. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను పరిరక్షించాల్సిన సంస్థలను బలహీనపరచడం, సుపరిపాలన నిబంధనలను బలపరిచే సంస్థలను తుంగలో తొక్కడం, ధనబలం, కో ఆప్టెడ్ ప్రభుత్వ సంస్థల దాడి నుండి ఎన్నికల రాజకీయాలను సంరక్షించాల్సిన సంస్థలనూ బలహీనపరుస్తున్నారు.

# డాలర్ పైపైకి...



భారత బడా బూర్జువా వర్గం, దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదంతో రాజీపడి దేశ సహజ వనరులను కట్టబెట్టటమే కాక, దేశ కరెన్సీ అయిన రూపాయి విలువను కూడా అమెరికా సామ్రాజ్యవాదుల దయకు వదిలి వేశా రు. దాని ఫలితమే రూపాయి విలువ పతనమై నేడు డాలర్‌కి 85.7 రూపాయిలుగా ఉంది. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి నిదర్శనం. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1947లో ఒక డాలర్‌తో రూపాయి మారకం విలువ 3.50 రూపాయల ఉంది. 1948 నుండి 1980 వరకు కొంచెం అటుఇటుగా ఉంది. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత రూపాయి విలువ పతనం ఎక్కువగా జరిగింది. అధికార మార్పిడి దగ్గర నుంచి 2022 వరకు రూపాయి విలువ 79 సార్లు పడిపోయింది. నేడు రూపాయి విలువ పతనం తారస్థాయికి చేరింది. సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదంపై ఎక్కువగా ఆధారపడటం, నూతన ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి, దిగుమతుల్లో ఉన్న వ్యత్యాసం, పెద్ద నోట్ల రద్దు, కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ -రష్యా యుద్ధం, తాజాగా ముడి చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం రూపాయి విలువ పతనానికి కారణంగా ఉంది. ప్రపంచ చమురు వినియోగించే దేశాల్లో 3వ స్థానంలో ఉన్న భారత్‌కు 85% చమురు దిగుమతిగా ఉంది. చమురే కాకుండా ఫార్మా, టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు అవసరమైన ముడిసరుకులు, వంటనూనెలు, ఆహారధాన్యాలు, పప్పులు, లోహాలను భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతులకు చెల్లింపులు డాలర్లలోనే జరపాలి. రూపాయి విలువ తగ్గిన ప్రతిసారి దిగుమతుల కోసం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. రూపాయి విలువ పడిపోవటం వల్ల దిగుమతి అయ్యే అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. ధరల పెరుగుదల భారం ప్రజలపైనే పడుతుంది. డీజిల్ ధరలు పెరిగితే, రవాణా చార్జీలు పెరిగి ఉప్పు, పప్పు, ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయి. అంతేకాకుండా ప్రయాణ ఖర్చులు, ఆటోచార్జీలు, బట్టలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫోన్లు, టివిలు, ల్యాప్ టాపుల, వాహనాల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారుతుంది. రూపాయి పతనం ఫలితంగా బడ్జెట్ లెక్కలు, అంచనాలు మారిపోతాయి. విదేశాలకు ఎగుమతి చేసే వారికి మాత్రం ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాలపై ఏ దేశ పెత్తనం ఉంటుందో, ఆ దేశ కరెన్సీ ఆధిపత్యం చలాయిస్తుంది. 1947 దాకా ప్రపంచ ఆధిపత్యం బ్రిటన్ చేతుల్లో ఉంది. దాని ఫౌండ్ కరెన్సీ, ఇతర దేశాల కరెన్సీపై ఆధిపత్యం చలాయించింది. బ్రిటన్ బలహీనపడిన తర్వాత అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ, తన డాలర్ కరెన్సీ ఆధిపత్యాన్ని ఇతర దేశాలపై నెలకొల్పింది. డాలర్ ఆధిపత్యం: చమురును డాలర్లలో చెల్లించాలనే ఒప్పందం కుదరటానికి ముందు అమెరికా కరెన్సీ విలువ ఆ దేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడిపడి ఉంది. 1974 లో సౌదీ అరేబియా తదితర దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయటంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రంగంలోకి దిగింది. సౌదీ అరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వ బాండ్లలో మదుపు చేయాలని, దానికి బదులుగా సైనిక, ఆర్థిక సహాయం అందిస్తామని ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా సౌదీ అరేబియాను తన వ్యూహంలో అమెరికా ఇరికించింది. అప్పటి నుండి చమురు ఉత్పత్తి దేశాల్లో డాలర్లలోనే చమురు విక్రయం కొనసాగింది. ముడి చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలరు ప్రాధాన్యత బాగా పెరిగింది. ముడి చమురుకు అన్ని దేశాలు డాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. ఫలితంగా ప్రపంచ వాణిజ్యంలో డాలర్ ప్రాచుర్యం పొందింది. అంతర్జాతీయ మార్కెట్లో వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం ఏర్పడింది. డాలర్ గిరాకీ వల్ల ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దాని విలువ బాగా పెరిగింది. అందరికీ డాలర్లు అవసరం కాబట్టి, దానినే తన ఆయుధంగా వాడుకునేందుకు అమెరికాకు అవకాశం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధం వలన రష్యా మీద ఆర్థిక ఆంక్షలు విధించటం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురు తిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తే వాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతం ఏర్పడుతుంది. పెట్టుబడులు ఆగిపోతాయి. డాలర్ మారకంలో ఆయా దేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీ రుణాలపై అసలు, వడ్డీల చెల్లింపులు మోయలేని భారంగా మారుతుంది. ఆయా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లో భద్రపర్చటం జరుగుతుంది. అందువల్ల అమెరికా తనకు నచ్చిన దేశానికి కావాల్సినంతమేర డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు, నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంకు ఎకౌంట్లను స్తంభింపచేసి డాలర్ల కొరత సృష్టించవచ్చు. ప్రస్తుతం మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి ఉండేలా చేయటానికి కూడా డాలర్ పెత్తనం అమెరికాకు తోడ్పడుతుంది. అమెరికాకు ఆయా దేశాలు చేసే ఎగుమతులు కుదించుకుపోతే, ఆ దేశాల దగ్గర ఉన్న డాలర్ నిల్వలు తరిగిపోతాయి. ఫలితంగా ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు కాని ఇప్పటికే ఆ దేశాలు ఐఎంఎఫ్ లేదా ప్రపంచ బ్యాంకు దగ్గర పొందిన రుణాలు డాలర్లలోనే చెల్లించాల్సిన ఉంది. అప్పుడు డాలర్ల అవసరం ఆ దేశాలకు తప్పదు. ఆ విధంగా ఐఎంఎఫ్ అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని మద్దతుగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్లలోనే సాగాలనే నిబంధన లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్‌పై ఆధారపడటం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభం చేస్తుంది. అది అమెరికాకు ఇష్టం ఉండదు. బ్రిక్స్ ఏర్పాటు: వాణిజ్యంలో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు బ్రెజిల్, రష్యా, చైనా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలు బ్రిక్స్ దేశాల కూటమిగా ఏర్పడ్డాయి. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ ఎమిరేట్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా 30 దేశాలు బ్రిక్స్‌లో చేరాలనే ఆలోచన చేస్తున్నాయి. ఐఎంఎఫ్‌కు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఆర్థిక వ్యవస్థ దీని ఏర్పాటు లక్ష్యం. అంతర్జాతీయ వాణిజ్యం ఆయా దేశాల కరెన్సీలలోనే జరగాలనే డిమాండ్ ను బ్రిక్స్ ముందుకు తెచ్చింది. బ్రిక్స్ దేశాల జనాభా 310 కోట్లకు పైగా ఉంది. ఇది ప్రపంచ జనాభాలో 41%, ప్రపంచ వ్యవసాయంలో 45% కలిగి ఉన్నాయి. బ్రిక్స్ దేశాలు, తమ ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోని, సమానత్వంతో కూడిన, పరస్పర ప్రయోజనాల ఆధారంగా నిర్వహించు కుంటాయి. అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా ప్రత్యేక అభివృద్ధి బ్యాంకును నెలకొల్పేందుకు బ్రిక్స్ దేశాలు సన్నద్ధమవుతున్నాయి. వీటి ప్రయోజనాలు వీటికి ఉన్నా, అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకోగలిగితే ప్రపంచ వాణిజ్యంలో మార్పులు సంభవిస్తాయి. డాలర్ ఆధిపత్యాన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కి ప్రత్యామ్నాయంగా ఆ దేశాల కరెన్సీలోనే చెల్లింపులు జరపాలని నిర్ణయించాయి. బ్రిక్స్ వేదికగా సమర శంఖం పూరించాయి. పెట్రోల్ విక్రయంలో డాలర్‌కు సౌదీ అరేబియా స్వస్తి చెప్పటం బ్రిక్స్‌కి బలం చేకూరుతుంది. ఇక నుంచి డాలర్లతో పాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఇయు)యూరో, జపానీస్ యెన్ ల లోను చెల్లింపులు స్వీకరిస్తామని చెప్పింది. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కలిసి ఉమ్మడి కరెన్సీ వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి. ఆ కరెన్సీ స్వభావం గురించి ఉమ్మడి అభిప్రాయ రావాల్సి ఉంది. డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వాణిజ్యం జరగాలన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అలా వ్యతిరేకిస్తున్న దేశాలను బెదిరించటానికి ట్రంప్ పూనుకున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై 100% సుంకాన్ని విధిస్తామనే బెదిరింపులు చేస్తున్నాడు. ట్రంప్ బెదిరించగానే ప్రపంచంలో మూడవ అతిపెద్ద 'ఆర్థిక' వ్యవస్థగా చెప్పుకుంటున్న భారతదేశం డాలర్ రహిత వాణిజ్యం పట్ల ఆసక్తిలేదని ప్రకటించటం అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ లొంగుబాటును వెల్లడి చేస్తున్నది. భారత రూపాయి విలువ పతనానికి అధికార మార్పిడి జరిగిన దగ్గర నుంచి నేటి వరకు పాలక ప్రభుత్వాలు అనుసరించిన, అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలతో, డాలర్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించకపోవటం, దేశం స్వయం సమృద్ధిని సాధించే విధానాలు అనుసరించకపోవటం, పెద్ద ఎత్తున చేసిన విదేశీ అప్పులకు డాలర్ల రూపంలో చెల్లించటమే కారణం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించటం ద్వారానే రూపాయి పతనం ఆగుతుంది.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది.'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది.తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను.అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను.అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను.ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు.నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు.కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు.ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు."తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు.ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్




చెన్నాల్రామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుడు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను.ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్ల కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అయినాక జీతగాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!'' అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.



ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది.అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది.వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జానా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మీ టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

# టాటా గ్రూప్‌లో పెను మార్పులు.. నోయల్ టాటా కూతుళ్లకు కీలక బాధ్యతలు!



టాటా గ్రూప్‌లో పెను మార్పులు.. నోయల్ టాటా కూతుళ్లకు కీలక బాధ్యతలు! %ూూూ +తీశీబజూ%: టాటా ట్రస్ట్ ఛైర్మన్ నోయెల్ టాటా కుమార్తెలు మాయ, లియా టాటా సర్ రతన్ టాటా ఇండస్ట్రియల్ ఇనిస్టిట్యూట్ (%ూ=×××%) ట్రస్టీల బోర్డులో చేరారు. ఎకనామిక్స్ టైమ్స్ తన నివేదికలలో ఒకదానిలో ఈ సమాచారాన్ని అందించింది. గ్రూప్ హెూల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు అతిపెద్ద వాటాదారులలో ట్రస్ట్ ఒకటి..

రతన్ టాటా మరణానంతరం టాటా గ్రూప్‌కు అసలు వారసుడు ఎవరు అనే ప్రశ్న ఇప్పటికీ తలెత్తుతోంది. దీనిపై చాలా చర్చ జరిగింది. అయితే, తరువాత రతన్ టాటా సోదరుడు నోయెల్ టాటాకు గ్రూప్ బాధ్యతను అప్పగించారు. ఆయనను చైర్మన్‌గా చేశారు. ఇప్పుడు టాటా గ్రూపునకు సంబంధించిన మరో వార్త వెలుగులోకి వస్తోంది. నోయెల్ టాటా కుమార్తెలు సర్ రతన్ టాటా ఇండస్ట్రియల్ ఇనిస్టిట్యూట్ (%ూ=××%) ట్రస్టీల బోర్డులోకి ప్రవేశించారు. ఇది టాటా గ్రూప్ హెూల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ ప్రధాన వాటాదారులలో ఒకటైన టాటా ట్రస్ట్‌లో భాగం.అంతకుముందు అర్నాజ్ కొత్వాల్, ఫ్రెడ్డీ తలతి ట్రస్టీల బోర్డులో ఉన్నారు. నోయెల్ ఇద్దరు కుమార్తెలు, మాయ, లేహ్ ఆమె స్థానంలో ఉన్నారు. దీనిపై అర్నాజ్ కొత్వాల్ మాట్లాడుతూ.. తనను రాజీనామా చేయాలని కోరారు. ఈ నిర్ణయం తర్వాత టాటా గ్రూపులో కొనసాగుతున్న విభేదాలు కూడా తెరపైకి వస్తున్నాయి. తమకు అన్యాయం జరిగిందని అర్నాజ్ కొత్వాల్ గ్రూప్‌లోని మిగిలిన ట్రస్టీలకు లేఖ రాశారు. బలవంతంగా రాజీనామా చేయించారు. కొత్త ట్రస్టీని తీసుకురావడానికి రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చారని చెప్పారు. మయా టాటా క్యాపిటల్‌తో తన వృత్తిని ప్రారంభించింది. ప్రస్తుతం ఆమె టాటా డిజిటల్ కింద టాటా కొత్త యాప్‌లను నిర్వహించే బృందంలో భాగం. లేహ్ టాటా ఇండియన్ హెూటల్స్‌లో వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ స్కూల్ నుండి మార్కెటింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు. లో తన కుమార్తెలకు చోటు కల్పించకముందే నోయెల్ టాటా తన ఇతర నిర్ణయాలతో వార్తల్లో నిలిచాడు. కొద్ది రోజుల క్రితం అతను గ్రూప్‌లో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనే రెండు పోస్టులను కూడా నిర్ణయించారు. అందులో అతను ఈ రెండు పోస్టులను తొలగించాడు. దీని వెనుక కంపెనీ ఖర్చు తగ్గడమే కారణమని ఆయన అన్నారు.

# వ్యాపారం

## కొత్త బడ్జెట్ లో ఆదాయపు పన్ను మినహాయింపును పెంచుతారా..?




పార్లమెంటులో ప్రవేశపెట్టే యూనియన్ బడ్జెట్ కోసం దేశంలోని ప్రజలందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. దానిలో అందజేసే పన్ను మినహాయింపులు, రాయితీలు తదితర వాటి కోసం లెక్కలు వేసుకుంటారు. తద్వారా ఆదాయంలో కొంత మిగుల్చుకోవాలని భావిస్తారు. కేంద్రం కూడా ప్రజల ఆశలకు అనుగుణంగా పలు రాయితీ కల్పిస్తుంది. ప్రస్తుతం దేశంలో కేంద్ర బడ్జెట్ పై వాడీవేడిగా చర్చలు జరుగుతున్నాయి. దానిలో కల్పించే మినహాయింపులపై అనేక వార్తలు వస్తున్నాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్ డీఏ ప్రభుత్వం మూడో సారి కేంద్రంలో అధికారం చేపట్టింది. అనంతరం తొలి బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండోసారి తీసుకురానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 11 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెడతారని సమాచారం. అయితే దీన్ని అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 2047 నాటికి వీక్షిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఇది ఉంటు%స్త్ర%దని భావిస్తున్నారు. బడ్జెట్ లో అందించే మినహాయింపులపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు శుభవార్త చెబుతారని సమాచారం. కొత్త పన్ను విధానంలో మినహాయింపు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతారని భావిస్తున్నారు. పన్ను రేట్ల తగ్గించి సామాన్యులకు ఊరట లభిస్తుందని చెబుతున్నారు.

పన్ను మినహాయింపు పరిమితిని రూ.50 వేలకు, పెద్దలకు రూ.లక్ష కు పెంచే ప్రతిపాదన ఉంది. బీమా వ్యాప్తిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో80 డి సెక్షన్ ను చేర్చుతారు. ఎందుకంటే ఆ సెక్షన్ కింద ఉన్న మినహాయింపులను చాన్నాళ్లుగా మార్చలేదు. ప్రస్తుతం పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో బీమాను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటారు. హౌసింగ్ రుణాలపై వడ్డీ మినహాయింపు పెరిగే అవకాశం ఉంది. సెక్షన్ 24బీ కింద ఈ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా ప్రజలు స్థిరాస్తులను కొనుగోలు చేసే అవకాశాలు పెరుగుతాయి. దీని వల్ల రియల్ ఎస్టేట్ రంగంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ముందుకు పయనించే అవకాశం కలుగుతుంది.


# ఆసీస్‌కు బిగ్ షాక్.. భారత్‌కు లక్కీ ఛాన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆ స్టార్ ప్లేయర్ దూరం



ఆసీస్‌కు బిగ్ షాక్.. భారత్‌కు లక్కీ ఛాన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆ స్టార్ ప్లేయర్ దూరం ఛాంపియన్స్ ట్రోఫీ 2025: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వహించనున్న ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమై మార్చి 9 వరకు జరుగుతుంది. ఈ టోర్నీకి ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ అందుబాటులో ఉండకపోవచ్చు. టోర్నీ ప్రారంభానికి నెల రోజుల సమయం మాత్రమే ఉండగానే కమిన్స్ గాయపడటం ఆసీస్‌కు ఎదురుదెబ్బ తగిలింది.ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌కు ఇంకా ముందే ఆస్ట్రేలియా జట్టుకు షాక్ తగిలింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ పాల్గొనడం అనుమానమే. బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో గాయపడిన కమిన్స్‌కు త్వరలో మోకాలికి శస్త్ర చికిత్స జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలంకతో జరగనున్న 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు పాట్ కమిన్స్ దూరమయ్యాడు. అలాగే, శ్రీఘర్‌కు మోకాలి స్కాన్ కూడా నిర్వహించనున్నట్లు ఆస్ట్రేలియా సెలక్టర్ల చైర్మన్ జార్జ్ బెయిలీ ధృవీకరించారు.స్కానింగ్ రిపోర్టు వచ్చిన తర్వాత పాట్ కమిన్స్‌కు ఎలాంటి చికిత్స అందించాలనేది నిర్ణయిస్తారు. అయితే కమ్మిన్స్ కాలుకు విపరీతమైన నొప్పి వస్తోందని, అందుకే అతనికి సర్జరీ చేసే అవకాశం ఉందని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. ఒకవేళ పాట్ కమ్మిన్స్‌కు శస్త్రచికిత్స జరిగితే, ఒక నెలలోపు కోలుకునే అవకాశం లేదు. దీంతో అతను ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండకపోవచ్చు. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు ఎదురుదెబ్బ తగులుతుందనడంలో సందేహం లేదు. ఎందుకంటే పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు అన్ని టోర్నీల్లోనూ విజయాలు సాధించింది. అది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ లేదా %ూణ×% ప్రపంచకప్ కావచ్చు. అది కాకుండా ఇటీవల ముగిసిన బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్ కావచ్చు. కమిన్స్ నాయకత్వంలో ఆస్ట్రేలియా జట్టు అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఇలా ఛాంపియన్స్ ట్రోఫీకి పాట్ కమిన్స్ అందుబాటులో లేకుంటే ఆస్ట్రేలియా జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తప్పదు. కమిన్స్ ఔట్ అయితే ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ గా స్టీవ్ స్మిత్ కనిపించడం దాదాపు ఖాయం.

# క్రీడలు

## మ్యాక్సీ వైల్డ్ ఫైర్ ఇన్నింగ్స్.. ఇలాంటి సిక్స్ ఎవ్వర్ బిఫోర్.. నెవ్వర్ ఆఫ్టర్.. వీడియో చూస్తే వావ్ అంటారు




మ్యాక్సీ వైల్డ్ ఫైర్ ఇన్నింగ్స్.. ఇలాంటి సిక్స్ ఎవ్వర్ బిఫోర్.. నెవ్వర్ ఆఫ్టర్.. వీడియో చూస్తే వావ్ అంటారుమెల్‌బోర్న్ స్టార్స్ %జం% సిడ్నీ సిక్సర్స్: బిగ్ బాష్ లీగ్ 28వ మ్యాచ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ అద్భుత సిక్సర్ కొట్టాడు. సిడ్నీ సిక్సర్స్‌పై మాక్స్‌వెల్ అద్భుతమైన అర్ధ సెంచరీ ఆడాడు. అతని ఇన్నింగ్స్ కారణంగా, మెల్బోర్న్ స్టార్స్ జట్టు ఒకవిధంగా మంచి స్కోరును చేరుకోగలిగింది.%గ్లెన్ మాక్స్‌వెల్‌కు ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో స్థానం లభించలేదు, కానీ ఎంపికైన వెంటనే, మ్యాక్స్‌వెల్ అద్భుతంగా చేశాడు, ఆ తర్వాత అతను ముఖ్యాంశాలలో ఉన్నాడు. బిగ్ బాష్ లీగ్‌లో మాక్స్‌వెల్ సిడ్నీ సిక్సర్స్ బౌలర్లను చిత్తు చేశాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 32 బంతుల్లో అజేయంగా 58 పరుగులు చేశాడు. మ్యాక్స్‌వెల్ తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. ఈ మూడింటిలో ఒక సిక్స్ చాలా అద్భుతంగా ఉంది, ప్రతి అభిమాని దానిని చూసి ఆశ్చర్యపోతాడు. మెల్‌బోర్న్ స్టార్స్ వేసిన ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో బెన్ ద్వోర్షియస్ వేసిన బంతికి మ్యాక్స్‌వెల్ అద్భుత సిక్సర్ కొట్టాడు. ఈ బాల్ ఫుల్ టాస్ కాగా.. దానిని ముందు ఆడటానికి బదులుగా, మాక్స్‌వెల్ రివర్స్ ల్యాప్ షాట్ ఆడాడు. దానిని సిక్సర్‌గా అందించాడు. మాక్స్‌వెల్ తరచూ ఇలాంటి షాట్‌లు ఆడుతూ బిగ్ బాష్ లీగ్‌లో మరోసారి తన మ్యాజిక్‌ను ప్రదర్శిస్తున్నాడు. మాక్స్‌వెల్ అలాంటి షాట్లు ఆడడమే కాకుండా జట్టును గౌరవప్రదమైన స్కోరుకు తీసుకెళ్లాడు.మ్యాక్స్‌వెల్ క్రీజులోకి వచ్చేసరికి మెల్‌బోర్న్ స్టార్స్ పరిస్థితి సన్నగిల్లింది. ఆ జట్టు 9.3 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే చేసి 4 వికెట్లు కోల్పోయింది. డకెట్, స్టోయినిస్ వంటి ఆటగాళ్లు కూడా పెవిలియన్ బాట పట్టారు. అనంతరం క్రీజులోకి వచ్చిన మ్యాక్స్‌వెల్ 32 బంతుల్లో 3 సిక్సర్లు, 5 ఫోర్లతో రాణించి జట్టు స్కోరును 156 పరుగులకు చేర్చాడు.%మాక్స్‌వెల్ ఫామ్ బాగుందిగ్లెన్ మాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్‌లో ఇప్పటివరకు మంచి ప్రదర్శన కనబరిచాడు. అతను 6 మ్యాచ్‌ల్లో 32.75 సగటుతో 131 పరుగులు చేశాడు. అతను 10 సిక్స్‌లు, 8 ఫోర్లు కొట్టాడు. ఈ గణాంకాలు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌కు అద్భుతమైనవి. అయితే టెస్టు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం రాకపోవడంతో మ్యాక్స్‌వెల్‌కు మాత్రం కచ్చితంగా బాధ కలుగుతుంది. మాక్స్‌వెల్‌ను టెస్టు జట్టులోకి ఎంపిక చేస్తే అది కాస్త వెనక్కి తగ్గినట్లు అవుతుందని పాంటింగ్ ఇటీవల పేర్కొన్నాడు.

# శారీరక అవసరాలు మధ్య నలిగిపోతున్న
# ఆధునిక స్త్రీ కథ నాతి చరామి



స్త్రీ జీవితాలను, జీవన అనుభవాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది. అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాద్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది.నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగాను చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్థం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విష యానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగిం చుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పథంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి అతనున్నట్టుగానే జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు. గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్థిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్థం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్ధపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్దిని బైటపెట్టి వారికి బుద్ధి చెపుతుంది గౌరి.



కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్థాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవ డానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు.శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్థం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్థం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్థం కాదు.ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్థం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్థం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు.కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది.

తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు.గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్థమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్థం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్థం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది.


గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు. ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం. వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలొచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది.

ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్థం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి.భర్త మరణించిన స్త్రీ మరో పురుషునితో సంబంధం పెట్టుకోవలసిందేనా, స్త్రీ తన కోరికల కోసం పక్క దారులు తొక్కవలసిం దేనా, ఏం మరో వివాహం చేసుకోవచ్చుగా లాంటి ప్రశ్నలను వేసే ముందు వితంతువుని భార్యగా స్వీకరించే క్రమంలో ఆమెని సెకెండ్ హాండ్గా మాత్రమే చూస్తూ ఆ వివాహం ద్వారా తాము ఇచ్చేదానికన్నా పొందే లాభాన్ని లెక్కలు వేసుకుంటూ ఆమెను వివాహం చేసుకోవాలనుకునే పురుషుల నైజాన్ని ప్రశ్నించవలసిన అవసరం కూడా ఈ సినిమా కల్పిస్తుంది. ఓ పురుషునితో జీవించిన స్త్రీని, ఓ స్త్రీతో సంబంధం ఉండిన పురుషుడిని ఒకే దృష్టితో చూడలేని సమాజం కల్పించే ఒత్తిడి కారణంగా ఎక్కువగా స్త్రీ నష్టపోతుందనే సత్యాన్ని కూడా ఈ సినిమా ప్రస్తావిస్తుంది. ఈ సినిమా లో గౌరి ఎన్నుకున్న మార్గం అందరి స్త్రీలకు నిస్సందేహంగా వర్తించదు. వర్తించకూడదు కూడా.

కాని ఆమె ఎన్నుకున్న మార్గం వెనుక సమాజంలో స్త్రీ అవసరాలను తక్కువ దృష్టితో చూసే పురుషాధిక్య భావజాలం ఉంది. నైతికత అనే విషయం కారణంగా తీవ్రమైన ఒత్తిడిని అనుభవించవలసిన స్త్రీల జీవన సత్యం ఉంది. "నాతిచరామి" ఈ విషయాలన్నిటినీ చర్చించే అవసరాన్ని కల్పించిన సినిమా. ఈ సినిమాకు సంభషణలే చాలా బలం.

ముఖ్యంగా సైక్రియాటిస్టుతో గౌరి జరిపే సంభాషణలు సమాజం, మనిషి మధ్య జరిగే సంఘర్షణలోని ఎన్నో పార్శ్వాలను స్పష్టపరుస్తాయి. అందరికీ ఈ సినిమా నచ్చకపోవచ్చు కాని ఎవరూ ఆలోచించడానికి ఇష్టపడని, ధైర్యం చేయనై కొన్ని విషయాల పట్ల మనలో అలజడికి మాత్రం కారణం అవగల సినిమాగా దీన్ని ప్రస్తావించుకోవాలి.


# ఒక పదం పుట్టాలేగానీ



ఒక పదం పుట్టాలేగానీ కడుపులోంచి
దాన్ని పట్టుకుని ఇక అల్లుతుంది
లోపలి జిజ్ఞాస సాలెగూడులా
పదాల శృంఖలాలను
వాక్యాల తీగలను
లాగీ లాగీ అటూ ఇటూ
అందమైన చేనేతవస్త్రంలా
ఇంకా సౌష్టవం అమరిక
సొంపున్న నిర్మితిని
పిట్టలు కూడా పొద్దస్తమానం
గడ్డిపోచనో కర్రపుల్లనో
ముక్కున కరుచుకుపోయి
తుర్రుమంటూ ఎక్కడో నిర్మిస్తాయి
అబ్బురపరిచే ప్రపంచాన్ని!
మెల్లగా అంచెలంచెలుగా
పరిణామం అద్భుత ఆవిష్కరణలు
మననుంచే మనలోంచే
ప్రకృతినుంచే పదార్థంలోంచే
బుద్బుద ప్రేరణలోంచే
దాన్ని చూసి ఏదో ఆకృతి
ఇవ్వాలని తపన దేనికో
ఉపయోగానికి తేవాలని
యాతన ఎందుకో
అర్థం ఆపాదించేవరకూ
అంతరార్థం శోధించేవరకూ
పని పరిపూర్ణమయ్యేవరకు
కొనసాగుతూనే నిరంతరం
దీన్నుంచి భవిష్యత్తరాలు
ఇంకా వేరే నిర్మితుల్లోకి
అడుగులేస్తూ ఆవిష్కరిస్తూ
మున్ముందుకు
వాళ్ళూ ఆపాదిస్తూ
కొత్త వ్యాఖ్యలు చేస్తూ
కొత్త అర్థాలు వెతుకుతూ
సమన్వయంసంతులనం చేకూరుస్తూ
కోల్పోతూ అప్పుడప్పుడు
సమానమైన ఊపిరిని అందరికీ
ఆ అందరూ కలసి–
ఓ వినూత్న ఉషోదయాన్ని తిలకిస్తూ
లేలేత ప్రభాత గీతం!!

# అమ్మకు కవితా నీరాజనం

ఈ ప్రపంచంలోనే అపురూపమైనది, అపూర్వమైనది అమ్మ. అమ్మకు ప్రత్యామ్నాయం లేనేలేదు. అమ్మకు ప్రతిరూపం లేనేలేదు. సృష్టిలో ఎన్ని అనుబంధాలు కలుషితమై పోతున్నా శతాబ్దాల మాతృత్వం మాత్రం కల్మషం లేనిది. కలుషితం కానిది. అమ్మ ఎన్నెన్నో పూల ఆత్మీయతల్ని భుజస్కంధాలపై మోసే రెమ్మ. ఎన్నెన్నో దుఃఖాలను తనలో ఇముడ్చుకొనే కన్నీటి చెమ్మ. ఆమె నవ్వు కురిపించే కాంతులు చీకటిని చిదిమేస్తూ జగమంతా పరచుకునే వెన్నెల కిరణాలు. ఆమె మాట అందించే ఆహ్లాదం పూల సరాగాలతో అలరించే మధుమాసం. అమె ఆత్మీయత వెదజల్లే చల్లదనం ఎదఎదలో ర%ఝ%ల్లుమంటూ పారే తొలకరి గానం. ఆమె అనురాగం వినిపించే సుస్వరాల ర%ఝ%రి నడిరేయి సెలయేటి గలగలల సంగీత విభావరి. అనుబంధపు వులితో బ్రతుకుల రాళ్లను మహత్తర శిల్పిలా అందంగా, బహుచందంగా రూపుదిద్దుతుంది. అటువంటి అనంత పార్శ్వాలున్న అమ్మ ప్రేమకు కవిత్వమూ దాసోహమైపోతుంది. అమ్మలో పరకాయప్రవేశం చేసి తానే అమ్మ అయిపోతుంది. మనకు గోరుముద్దలు తినిపిస్తూ వెన్నెలంత అనుభూతుల్ని పంచుతుంది. అమ్మ ఆశీనురాలు కావడానికి తానే సింహాసనం అయిపోతుంది. అమ్మ తలపుల ఆత్మీయతల్ని మన మనసుల్లోకి అలవోకగా వొంపుతుంది. కవిత్వం అమ్మపాట్కె పొటమరిస్తుంది. 'నువు పాడుతుంటే అమ్మా/ అమ్మలందరూ ఒక సముద్రమైమన ఇంటిముందుకు/ పొంగిపొరలుకుంటూరావడంనాకు అగుపించిందమ్మా/ అమ్మా, ఇప్పుడు నీ పాట నా చిటికెన వేలికినువ్వు చేయించిన నీలంరాయి ఉంగరంలా/ తగులుతున్నదమ్మా'('అమ్మచెట్టు' సంకలనం నుంచి)అంటూ అమ్మను విలక్షణ పదచిత్రాలతో కీర్తిస్తారు పైగంబర కవి దేవిప్రియ. అమ్మ పాటను ఉప్పొంగే కడలిలో దర్శించింది కవిత్వం. అమ్మ గొప్పతనాన్ని వర్ణించడానికి, అమ్మ ఆత్మీయతను బేరీజు వేయడానికి పొంగిపొరలి వచ్చే సముద్రానికి మించిన ప్రతీక ఇంకేముంటుంది!?. ఎందరో అమ్మల కలయిక సముద్రమైతే సముద్రం ఎంత శక్తిమంతమైనది అయివుండాలి!?. ఆ శక్తిని పాలపుంతలుగా కురిపించి తానూ శక్తిమంతమైపోయింది కవిత్వం. అమ్మపాటను సముద్రం చేసినందుకు గర్వంగా తలెత్తుకొని తన ఠీవిని ప్రదర్శించింది. తన చిటికెన వేలిని అమ్మ చేయించిన నీలం రాయి ఉంగరం ఎంత ఇష్టంగా హత్తుకుంటుందో అంతే ఇష్టంగా అమ్మపాట తన హృదయాన్ని హత్తుకున్నదంటూ కవి అమ్మకు నీరాజనా లర్పిస్తాడు. ఆ నీరాజనాలతో కవిత్వం చేతులు కలిపి అమ్మకు సమున్నత గౌరవాన్ని కల్పించింది.



సముద్రపు పొంగులలో అమ్మకు ఎన్నో హంగులు కల్పించింది. మాతృత్వాన్ని రంగులమయం చేసింది.'బానిసత్వపు అలుపెరుగని పేగుల్లోంచి/ గుండెల్ని కుతకుతలాడిరచే చెమట చిత్తడుల్లోంచిఆకలి ఊటలు సముద్రాల్కెనా యజమాని ఆజ్ఞలను పాటస్తూ/ సూర్యుడితో పోటీపడే అమ్మఎన్నో దీపాల్ని కళ్లలో పెట్టుకొని చూసినా/ తనివితీరని ఓ పండువెన్నెల జాలిని పాలించే రాజ్యాధినేత్రి.నాలోంచి నన్ను చేదుకొని తరతరాలుతలెత్తుకొని సెల్యూట్ చేసే/ అసలుసిసల్కెన అమ్మజెండానావిష్కరించాలి' ('అమ్మజెండా' ఖండిక నుంచి)అంటూ శ్రమజీవన సౌందర్యానికి ప్రతీకలా కనిపించే అమ్మను ఆత్మగౌరవ పతాకంగా దర్శించాలని తపిస్తారు కొమ్మవరపు విల్సన్ రావు. ఇక్కడ అమ్మ గుండెలోతుల్లోని ఆర్ద్రతను మరింతగా తడుముతూ ఆవేదన్కె వర్షించింది కవిత్వం. తరతరాల బానిసత్వాన్ని పెంచిపోషించే ఆజ్ఞలను ప్రశ్నించింది. అనంత సముద్రంలో తీరని ఆమె ఆకలి ఊటల్ని దర్శించింది. వేదనను అనుభవిస్తూనే అమ్మ విధిని నిర్వహిస్తూ చూపించే నిబద్ధతను సూర్యుడితో పోల్చింది. పండు వెన్నెల లాంటి, జాలి రాజ్యానికి అధినేత్రి వంటి అమ్మఅస్తిత్వ పోరాటంలో పాలుపంచుకుంది కవిత్వం. అందుకే ఆమె పట్ల నిర్లక్ష్యం చూపిన తరతరాలే నీరాజనాలర్పించే నిలువెత్తు ఆత్మగౌరవ పతాకంగా ఆమెను ఆవిష్కరించాలని సమాయత్తమవు తోంది. కవిత్వం అమ్మ అయినప్పుడు గొప్ప వాక్యాలుగా ప్రవహిస్తూ వుంటుంది.ఆత్మీయతా జలపాతాల్కెపోతూ వుంటుంది. మనల్ని లాలిస్తూ ముప్పిరిగొంటుంది. కవిత్వం అమ్మలోని కమ్మదనాన్ని పాలలోని వెన్నెలా వెలికితీస్తుంటుంది. అమ్మతనానికి ఎన్నో భాష్యాలు చెబు తుంటుంది. అమ్మ ఒక పూల రుతువైతే కవిత్వం ఆమనిలా ఆమె వెన్నంటే వుంటూ మాతృత్వపు సొబగుల్ని ప్రపంచానికి చాటిచెబుతూ వుంటుంది.

# ఓ... సాహితీ కెరటం ఆగిపోయింది



హన్మకొండ ఫిబ్రవరి 19 ( నేస్తం ) అద్భుత కవితలు వినిపించే ఆమె స్వరం మూగబోయింది అని ప్రముఖ కవి కాళోజి ఫౌండేషన్ చైర్మన్ నాగిళ్ల రామశాస్త్రి అన్నారు... ఆదివారం బాలసముద్రంలోని ఆదర్శ లా కళాశాలలో ఇటీవల మరణించిన కవయిత్రి డాక్టర్ కందాళ శోభారాణి స్మరణ సభ లో పాల్గొన్న రామశాస్త్రి మాట్లాడుతూ శోభారాణి మరణం ఓరుగల్లు సాహితీ లోకానికి తీరనిలోటని కవులు సాహితీవేత్తలు వారి మరణం జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.... కార్యక్రమానికి ముందు శోభారాణి భర్త తాటిపాముల రమేష్ కుమారుడు కౌశిక్ లతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేసిన కవులు వారు కవితల ద్వారా ఆమెకు నివాళులర్పించారు..... తన పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రయోగాల నిమిత్తం అందించడం ఆమె సమాజ సేవకు నిదర్శనం అనేకమంది అని కవులు కొనియాడారు...ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ, ఖాజిపేట లోని సాహితి సంస్థలు ఉజ్వల సాహితి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ సభ్యులు శనిగరపు రాజమోహన్ , అరసం జిల్లా అధ్యక్షులు నిధి బ్రాహ్మాచారి, విరసం జిల్లా కన్వీనర్ కోడం కుమార స్వామి, తెలంగాణ సాహితీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొగిల చంద్రమౌళి, వరంగల్ రచయితల సంఘం అధ్యక్షులు నల్లెల రాజయ్య, ప్రజాస్వామిక రచయితల సంఘం రాష్ట్ర భాద్యులు అనిశెట్టి రజిత,సామాజిక వేత్తలు నిమ్మల శ్రీనివాస్, సాగంటి మంజుల, సాహిత్య విజ్ఞాన ప్రతిభ మామూనూర్ ఎర్ర విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.